1.6.1997 16 పేజీలు వెల:69 పేజీలు:23 వెల:0.25రూ Phone: 327354 Regd. No. HNL 18



ఉయ్యాలి

నెల్లూరు జిల్లా ప్రత్యేక సంచిక

చంద్రబాబు బ్లూఫిలింలు చూశాడా?

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్లూఫిలిం చూశారా? సింగపూర్ పర్యటనలో ఆయనీ మానసిక బలహీనతకు లోనైనారా?

ఆవుననే చెప్తున్నారు – కొందరు ప్రతిపక్ష నాయకులు. ఆంధ్రలో పరిశ్రమలు స్థాపించను



విదేశీయులను పిలవడానికి ఈ మధ్య చంద్రబాబు సింగపూర్ వెళ్లింది తెలిసిన సంగతే. అక్కడాయన ఒక ఖరీదైన హోటల్‌లో బస చేశారు. సింగపూర్ హోటళ్లలో బ్లూఫిలింలు సర్వ సాధారణం. కాని అది ఉచితం కాదు. గదిలోని టివిపైన ఒక చిన్న ఎలక్ట్రానిక్ పరికరం వుంటుంది. దాని స్విచ్ ఆన్ చేస్తే బ్లూఫిలిం ప్రసార మౌతుంది. ఎంత సేపు సినిమా చూస్తే – అన్ని డాలర్ల బిల్లు పడుతుంది. టివి ఆన్ అయి వున్నంత సేపూ – కరెంట్ మీటరు పరి తిరుగుతుంది పేషనల్ కంప్యూటరు. హోటల్ ఖాళీ చేసేటప్పుడు బిల్లు చెల్లించి రావాలి. గదిలో వంటరిగా వున్నప్పుడు చంద్రబాబుకు ఆ ఛానల్‌పై మనసు పడిందేమో – క్రింద బిల్లులో దొరికిపోయారు. ఒక సింగపూర్ పత్రిక ఈ రహస్యాన్ని బట్టబయలు చేసిందట. ఆంధ్ర ముఖ్యమంత్రి సింగపూర్ వచ్చి వినోదించి వెళ్లాడని ప్రాసిందట. ఇక్కడా పత్రికలు తెప్పించి, చంద్రబాబు పరువు తీయాలని పథకం పన్నుతున్నారు ప్రతిపక్షనాయకులు.

సింగపూర్ వృత్తాంతం కొరకు 14 పేజీలో

డిపాజిట్ సైతం తెచ్చుకోలేని హీనస్థితికి పార్టీని దిగజార్చేసిన...

కాంగ్రెస్ నేతలకిక సన్యాసమే!

మార్కూరు ఉప ఎన్నికలో తెలుగు దేశం సాధించిన ఘన విజయం – రాష్ట్రంలో కాంగ్రెస్ దీనావస్థకు అద్దం పట్టింది. కాంగ్రెస్ వాదుల అసమర్థత, నిర్లక్ష్యం, నిర్లిప్త వైఖరి, నీచ మనస్తత్వాలకు ఈ ఎన్నిక ఒక నిదర్శనం.

ప్రకాశం జిల్లాలోని ఈ శాసనసభా స్థానంలో తెలుగు దేశం అభ్యర్థి లక్షా 11 వేలా 767 ఓట్ల మెజారిటీతో గెల్చాడు. కాంగ్రెస్ అభ్యర్థిని బాలమ్మకు కేవలం 7 వేలా 450 ఓట్లు మాత్రమే పోలైనాయి. ఆమెకు డిపాజిట్ సైతం దక్కలేదు. ఉప ఎన్నికల్లో ఇంత హీనంగా ఓడిపోవడం కాంగ్రెస్‌కిది ప్యాట్రిక్. ఆళ్లగడ్డలో, నంద్యాలలో ఇదివరకే ఇటువంటి అనుభవాలు ఎదురైనాయి.

కాంగ్రెస్ వాదులకు సిగ్గు అనేది వుంటే – రాజకీయాలు వదలిపెట్టేసి సన్యాసం తీసుకోవలసిన పరిస్థితి! కాని వారికది ఏ కోశానా లేదు. ఆ పార్టీ అభ్యర్థి అంత దారుణంగా ఓడిపోవడానికి కారణం – జనంలో అభిమానం లే కాదు; పార్టీ నేతల్లో పట్టుదల లేకపోవడం; ఒక్కనేతా ఈ ఎన్నిక సంగతి పట్టించుకో లేదు. స్థానికంగా ఒక అభ్యర్థిని సైతం వెతకిపెట్టే టపిక వారిలో కలుగ లేదు. ఎవరో ఒకరని చెప్పి బాలమ్మను నిలబెట్టారు. అంతే, ఆ తర్వాత ఆమె సంగతి పట్టించుకున్న నాధుడు లేదు. తిరగడానికి కారులేక, కట్టడానికి బెండా లేక, గ్రామాలకు

మార్కూరులో ఓటమి కాంగ్రెస్ పరువుతీసింది; తెలుగుదేశం ప్రభదేదీప్య మానమైంది!

కనీసం దారులు చూపించే కార్యకర్తలు దొరకక, చేతిలో పైసలు లేక, పెట్టడానికి పోలింగ్ ఏజెంట్లు లేక నానాయాతన పడిందామె. గెలుస్తామనే గ్యారంటీ వుంది కూడా చంద్రబాబు తన పార్టీ తరపున అక్కడ ఐదారు మంత్రులను పెట్టి, నిధులిచ్చి, తానూ సభలలో పాల్గొని చిన్నపామూ పెద్ద కర్రతో కొడితే – కాంగ్రెస్ వాదులు ఇది తమ ఎన్నికే కాదన్నట్లు ముసుగుతన్ని నిద్రపోయారు.

మద్యపాన నిషేధం రద్దు తర్వాత జరిగిన ప్రథమ ఎన్నిక ఇది. కాంగ్రెస్ వాదులు మనసుపెట్టి పనిచేసి వుంటే చంద్రబాబు పాలనపై ప్రజాభిప్రాయం పలె వుపకరించి వుండేది. ఇప్పుడీ మెజారిటీనే ముఖ్యమంత్రి తన పట్ల జనంలో వుండే అభిమానానికి గుర్తుగా ప్రచారం చేసుకొంటాడు.

అధికారంలోకి వస్తే పదవులు, పదవులు రాగానే ప్రజాధనం ఆరగింపు, ఆ డబ్బుతో ఆస్తులు ఏర్పర్చుకోవడం, ఆ ఆస్తులను రెట్టింపు చేసుకోవడం, ప్రతిపక్షంలో పడగానే వాటిని కాపాడుకోవడానికి తమ శక్తియుక్తులన్నీ వినియోగించడం తప్ప – పార్టీ గురించి, పార్టీ ప్రతిష్ట గురించి, పార్టీ భవిష్యత్ గురించి ఏ మాత్రం పట్టింపులేని నీచ మనస్తత్వం అలవర్చు కొంటున్నారు కాంగ్రెస్ వాదులు. కనీసం ఇరవై ఏళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికార అవకాశమే లేకుండా చేసే పద్ధతేదైనా కనిపెట్టి పాటిస్తే తప్ప వీరికి బుద్ధిరాదు.

ALL CLEAR FINE WRITER



cello

WITH SWISS CARBIDE 0.8 BALL

DISTRIBUTORS FOR NELLORE & RAYALASEEMA

GOWANI AGENCIES

KAPU STREET, NELLORE. PHONE : 331311, 331086, 328201

ATTENTION

Are you looking for career in Computer Industry !

Come &Join ET&T;' s Job Oriented Course from A GOVT. OF INDIA ENTERPRISE

- Placement assurance for meritorius students.
- Training by well Experienced Computer Professionals.
- Certificate from A Govt. of India Enterprise.
- Well designed course material
- More hands on Computer Hours

ADMISSIONS ARE IN PROGRESS FOR ORACLE, PGDCA, AUTOCAD, UNIX, C &C++, Advanced Diploma in Hardware Maintenance

FOR FURTHER DETAILS CONTACT AT THE EARLIEST

ET & T COMPUTER CENTRE

A GOVT. OF INDIA ENTERPRISE

23/182, 3rd Floor, Shodhan Nagar, Beside R.T.C. Bus - stand, NELLORE –3.

మూలాపేట, శ్రీ వేణుగోపాల స్వామి గుడి ఎదురుగా ఉన్న విజయకృష్ణ హైస్కూల్ & జూనియర్ కాలేజ వారి అనుబంధ సంస్థ

నోబుల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్

(7వ తరగతివరకు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ)


శ్రీ ఆంజనేయస్వామి గుడి ప్రక్కవీధి, సంతపేట, నెల్లూరు -1.

LKG నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియంలలో విద్యాబోధన

మా ప్రత్యేకతలు.

- సమర్థవంతమైన యాజమాన్యంచే నిర్వహణ
- 1వ తరగతినుండి ఇంగ్లీష్ గ్రామర్ బోధన
- ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ
- సంక్షిప్త నూతన విద్యావిధానంమా ప్రత్యేకత. వ్యాన్ సౌకర్యం కలదు.

-డైరెక్టర్: కృష్ణ



ఇది నగ్న చిత్రం కాదా?

సినిమా పత్రిక తన నగ్న రూపం ప్రకటించి నందుకు తెగ బాధపడి పోయింది. తన పరువు పోయిందని ఆగం చేసింది. ఆ పత్రిక చేసింది తప్పయితే కావచ్చు కాని – ఈ ఫోటో చూసిన తర్వాత నగ్నత్వ ప్రదర్శనకు ఇంత కంటే ఇంకేమి మిగిలి వుంది? ఇది నగ్న చిత్రం కాదని చెప్పగలమా? అంత మాత్రానికి ఎందుకంత ఆగం.

పై ఫోటో పూజాభట్‌ది; నగ్నత్వాన్ని ఇంత అందంగా, విపులంగా ప్రదర్శించ గల్గిన యువతీ మణులు చాలా కొద్ది మందే వుంటారు. అందం చాలా మందికి వుంటుంది కాని తమ వంటి సొగసును, అవయవాల సొంపును వెన్నెల్లో పిండార పోసినట్లు తెరపై పరచి యువతరం నరాలను తియ్యగా మెలిత్రిప్పు గల చాతుర్యం మాత్రం చాలా కొద్ది మందికే వుంటుంది. అటువంటి అపురూప నిపుణురాలు, లావణ్యవతి పూజాభట్.

తన అందం పిప్పి చూపడానికి ఏ మాత్రం సిగ్గు పడని ఈ సొగసుకత్తె – ఈ మధ్య ఒక

కలలను ప్రేమించే



సొనాలి బింద్రేకు కలలంటే ఇష్టం. కంటికి కన్పించని మరో లోకానికి కలలే వారధులని ఆమె నమ్మకం. కలలు కనే తీరిక లేకుంటే జీవితంలో ఆనందమే లేదని; అటువంటి చోట జీవం వుండదని ఆమె విశ్వాసం. మన సినిమాలు, టివి కార్యక్రమాలు, పుస్తకాలు నిస్సారం కావడానికి మహాశక్తి, స్వాప్నిక స్థితి లేకపోవడమే కారణ మంటూదామె.

నిజంగానే కొట్టుకొన్న నటులు!

సినిమాల్లో హీరో, విలన్ల మధ్య ఢ్యూప్ ఫైటింగులు పరా మామూలే. కాని మే 11 తేది తమిళ నటులు తమ యూనియన్ సర్వ సభ్య సమావేశంలో తెగ తిట్టుకోవడమే కాకుండా కొట్టున్నారు. దక్షిణ భారత నటీనట సంఘానికి ఎం.ఆర్. రాధా అధ్యక్షుడు. పదవీ కాలం అయిపోయిందట. నటి మంజుల భర్త విజయకుమార్ సంఘానికి కొత్త అధ్యక్షుడు కావాలని తహతహ లాడుతున్నారు. ఈ దశలో కరుణానిధి ప్రభుత్వం కూడా నటీ నటుల సంఘ భవనం కట్టుకొనేందుకు 2 కోట్ల రూపాయల గ్రాంటు మంజూరు చేసింది. ఈ నిధుల విడుదల మరింత స్పర్థలు పెంచాయి. హీరోల్లో శరత్ కుమార్, విజయకుమార్ వర్గం, విజయకాంత్, రాధా రవి వర్గం. ఈ గొడవలో ఆనేమి తక్కువ తినలేదని నటిమంజీ జయచిత్ర చెంగు బిగి మరీ పాల్గొందట.

పోలీస్‌స్టేషన్లు గూండాల కప్పు చెప్పేయండి!

నెల్లూరు టౌన్ పోలీస్ స్టేషన్లు పొలిటికల్ క్రిమినల్స్ స్థావరాలుగా; సబిన్స్‌పెక్టర్లు వారి తాబేదార్లుగా తయారౌతున్నారు. జిల్లా అంతటి సంగతి ఎట్లుండో నాకు తెలియదు కాని టౌన్ స్టేషన్లకు సంబంధించి మాత్రం ఇది నిందారోపణ కాదు; నిష్ఠూరమైన సత్యం. ఎవడో ఒక తెలుగు ఛోటా నాయకుడితో పరిచయం వుంటే చాలు – ఏ స్టేషన్‌లోనైనా ఎవరినైనా మూయించేయ వచ్చు, విడిపించనూ వచ్చు; కేసులు పెట్టావచ్చు. పెట్టిన కేసులు మాయం చేయనూ వచ్చు; ఫిర్యాదిని బొక్కలో తోసి, ముద్దాయికి మర్యాదలు జరిపించవచ్చు. కేసు పెట్టిన వాడిచేతనే పెట్టించుకున్న వాడికి జుల్మానా కట్టించనూ వచ్చు. మీరేది కోరితే అది చేసేయవచ్చు. కావలసినదల్లా ఒక పచ్చ చొక్కా తొడుక్కున్న వాడి చేతి ఫోన్‌కాలు; సబిన్స్‌పెక్టర్ గారికి జేబు పట్టే పచ్చనోట్లు. ఎస్‌పిలు, డిఎస్‌పిలు వున్నారే – వారు ఉత్సవ విగ్రహాలతో సమానమై పోయారు; ఈ సబిన్స్‌పెక్టర్లపై వారికి ఏ అదుపూ లేదు. కావల్సొస్తే ఎస్‌పిని లేదా డిఎస్‌పిని లొంగ దీయడం ఈ చిన్న దొరలకు మంచినీళ్ల ప్రాయం. గుడిలో తమ విగ్రహం మెడలోని నగలను వల్చుకపోయే చోరాగ్రేసరులను ఆ దేముళ్లు ఎట్లా చిద్విలాసంగా చూస్తుండి పోతారో – ఈ పెద్ద దొరలూ తమ క్రింది వారి లీలా విశేషాలను అంతే తన్మయత్వంతో తిలకిస్తుంటారు.

వారు మాత్రం ఏమి చేస్తారు? పదేళ్లకు పై నుంచి టౌన్‌లోనే ఈ స్టేషన్ నుంచి ఆ స్టేషన్‌కు అక్కడి నుంచి ఇక్కడకు మారడం తప్ప – టౌన్ వదలి పోకుండా కాలం నెట్టుక రాగల శక్తి సంపన్నులు ఈ ఎస్ఐలు. ఎప్పుడే నాయకుడి చేత మొట్టికాయ వేయిస్తే ఆ పెద్ద దొరలు కుక్కిన పేలవలె తమ బదిలీ కాగితాల మీద సంతకాలు చేస్తారో వారికి తెలుసు. నాయకుల

సణుగుడు

ఆయువుపట్టులు ఏమిటో, తాము తాన అంటె వారు తందాన అనాలంటె తామేమి చేయాలో ఇంకా బాగా తెలుసు. అందువల్లే వారంత విచ్చలవిడిగా తమ ఆటలు సాగించుకో గల్గుతున్నారు.

ఒక వృద్ధ మహిళ తన కుటుంబ సభ్యులే తనను కొట్టి, తన డబ్బు, నగలు, ఆస్తి పత్రాలు పెరుక్కున్న సంఘటనపై నాలుగవ టౌన్ స్టేషన్‌లో కేసు రిజిష్టర్ చేయడానికి ఆరునెలల నుంచి కాళ్లరిగేట్లు తిరుగు తున్నదట. కాని ఆ ఎస్ఐ గారికి ఆమె మంచి తస్కరించిన సొమ్ములో సగం వాటా ముట్టిందేమో

కొరవ 10 పేజీలో

తగ్గింపు ధరలలో నాణ్యమైన నోటుపుస్తకాలు

నెల్లూరు పటణములో నాణ్యమైన
నోటు పుస్తకాల ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ ప్రారంభం.

శ్రీ శ్రీనివాస బుక్ మ్యానుఫ్యాక్చరర్స్

నెల్లూరు వారు ఎగ్జిబిషన్ ప్రారంభించి నాణ్యమైన
నోటు పుస్తకాలు తగ్గింపు ధరల్లో అందించబోతున్నారు.

ఎగ్జిబిషన్ కమ్ సేల్స్

ప్రారంభ తేదీ: 5-6-1997

హోల్‌సేల్ ధరలకే రిటైల్ అమ్మకము

నెల్లూరు : టి.వి.ఎస్. కళ్యాణసదన్
ట్రంకురోడ్, నెల్లూరు
నెల్లూరు : కామిశెట్టి సుందరామయ్యశెట్టి సత్రము,
బి.వి.ఎస్. హైస్కూల్ ప్రక్కన, నవాబుపేట, నెల్లూరు
వెంకటగిరి : క్రొత్త షాపింగ్ కాంప్లెక్స్
రాజాగారి నగిరి ఎదురుగా, వెంకటగిరి

హోల్‌సేల్ వ్యాపారస్థులకు ప్రత్యేక తగ్గింపు కలదు

శ్రీ సాయి విద్యానికేతన్

ఇంగ్లీష్‌మీడియం స్కూల్ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ)

రామలింగాపురం, నెల్లూరు. ఫోన్: 320234

PLay Class, LKG నుండి IX క్లాస్ వరకు
అడ్మిషన్లు ప్రారంభమైనవి.

వ్యాన్ మరియు హాస్టల్ సౌకర్యము కలదు

III క్లాసు to IX వరకు అన్ని సబ్జెక్టులకు - లేడీ టీచర్స్ కావలెను.
(Fluency in English is prefereable) Salary Rs. 1,000 to 1,200)

Estd. 1988 Ph: 325199

Dr. SRK SCHOOL

(Recognised by the Govt. of A.P.)

TEKKEMITTA Extn., – NELLORE– 524 003.

1996–'97 S.S.C. RESULTS
100% FIRST CLASSES
(54 FIRST CLASSES)

Admissions for 1997–'98
Play Class to X Class
Test on all days at 9 A.M.

M. Beaulah Grace, B.Sc., B.Ed., Headmistress

P. Krishna Murthy, M.Com., Director

శ్రీ నేతాజీ పైలట్ హైస్కూల్

స్థాపితం : 1989

(Recognised by the Govt. of A.P.)

విజయమహల్ ఎదురుగా, నెల్లూరు



ఫోన్ : 328824
329470

హాజరైన విద్యార్థులు 76

10వ తరగతిలో మా విజేతలు

ప్రథమ శ్రేణి : 40
ద్వితీయ శ్రేణి : 25
తృతీయ శ్రేణి : 11



కోరుకొండ, నవోదయలో మా విజేతలు

1) LKG నుండి 10వ తరగతి మరియు కోరుకొండ, నవోదయలకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
2) వ్యాయామ, యుద్ధ శిక్షణ కలదు. 3) బాల బాలికలకు వేరు వేరు హాస్టల్ వసతి కలదు.

L.K.G. to X (T.M. & E.M.) అడ్మిషన్లు జరుగుచున్నవి.

నది వింతగా వుంది

త్రాగు నీరు తప్ప త్రాగుడు అల్లా ఒర్లు గుల్లు చేస్తుంది. అందుమల్లనే మన రాష్ట్రంలో మద్యాన్ని నిషేధించారు. కాన్పూరు దాన్ని సరళించారు. అది వేరే విషయం.

మధ్యప్రదేశ్‌లోని సింగారి గ్రామంలో మద్యం త్రాగని వారికి శిక్ష విధిస్తున్నారు. ఆ గ్రామంలోని ఆచారం ప్రకారం ప్రతి ఒక్కరూ ఉదయాన్నే తప్పకుండా మద్యం సేవించాలి. మనం ఉదయాన్నే దేవునికి నియమంగా పూజ చేసినట్లు, ఉదయాన్నే మనం దేవునికి పూజ చెయ్యకపోతే ఆయన కనికరించరని సహజంగా మనం భావిస్తాం. అలాగే సింగారి గ్రామంలో ప్రతి రోజూ పొద్దున్నా మద్యం సేవించకపోతే దేవతలకు ఆగ్రహం కలుగుతుందని, దానివల్ల గ్రామానికి చెడ్డ జరుగుతుందని గ్రామస్తుల నమ్మకం.

ఈ మూఢ నమ్మకం మీద విశ్వాసం లేని ఒక యువకుడు మద్యం త్రాగటం మానేశాడు. దేవతల సంగతేమో కాని, ఆ ఊరి పెద్దలు అతని మీద ఆగ్రహించి ఊళ్ళోకి రావాలంటే గ్రామ పెద్దల ముందు మద్యం సేవించి, వెయ్యి రూపాయల జరిమానా చెల్లించమని ఆదేశించారట.

అమెరికన్ ప్రెసిడెంట్‌ను మించిన ప్రథముడు

పీపుల్ మెగజైన్, ఇటీవల అమెరికాలో ఒక సర్వే జరిపింది. అమెరికాలో అన్ని రంగాల్లో అన్ని విధాలుగా ప్రజల దృష్టిలోను, ప్రజల ఆదరాభిమానాల్లోను వున్న ప్రముఖుడైన ప్రథమ వ్యక్తి ఎవరు అన్న విషయంలో జరిపిన సర్వేలో, రెండవసారి అమెరికా ప్రెసిడెంటు గిరిని కైవసం చేసుకున్న ప్రథమ అమెరికా పౌరుడు క్లింటన్ సోదరికి కూడా రాలేదట. హాలీవుడ్ సినీ నటుడు హాపుల్ గోల్డుబర్గు నూటికి నూరు మార్కులతో ప్రథమ ప్రముఖుడుగా ఎన్నికయ్యాడు. ప్రజల్లో సినిమాలు, సినిమా నటుల ప్రభావం అలా వుంది.

అమెరికాలోనే కాదు. ఏ దేశంలోనైనా ఇలాంటి సర్వే జరిపి నట్టయితే ఆ దేశంలోని ఏ ప్రముఖ సినీతారో, ప్రథమ వ్యక్తిగా ఎన్నికవుతారు. ప్రముఖ కవులు, పండితులు, శాస్త్రవేత్తలు, రాజకీయ నాయకులు, సంఘ సేవకులు మరెవ్వరూ ఎంత ప్రముఖులైనా ప్రజలు గుర్తించరు. అసలు వీరి పేర్లు ప్రజలకు తెలియనే తెలియవు. తరానికి తెలిసిందంతా సినీతారలే! ఏమిటీ దౌర్భాగ్యం!



రాజకీయ దోపిడీవల్లే దేశమిట్లా చితికిపోయింది!

బిజెపి జాతీయ అధ్యక్షుడు ఎల్.కె. అద్వానీ- స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సంకేతంగా జరుపుతున్న రథయాత్రలో 28 తేది రాత్రి నెల్లూరు వచ్చారు. అద్వానికి స్వాగతం పలుకుతూ బిజెపి కార్యకర్తలు టౌన్‌లో చాలా దతబడలు సృష్టించారు. ట్రంకురోడ్డు, చిన్నబజారు ప్రాంతమంతా బ్యానర్లు, కటౌట్లు, కాషాయ తోరణాలతో నింపేశారు. మాడవక్కని ఆ ఏర్పాట్లకు అద్వానితోపాటు, రథయాత్ర సంచాలకుడు బిజెపి జాతీయ కార్యదర్శి

నెల్లూరులో అద్వాని

వెంకయ్య నాయుడు కూడా మహదానంద పడిపోయారు. జనం కూడా బాగానే వచ్చారు. అద్వానీ ఉపన్యాసం కన్నా చతురోక్తులతో మాటల గారడీ చేసిన వెంకయ్య నాయుడు ఉపన్యాసమే అందర్నీ ఆకట్టుకొన్నది. అద్వానికి రక్షణగా వచ్చిన బ్లాక్‌క్యాట్ కమెండోలు ప్రజలతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించడం విశేషమనాలి.

వెంకయ్య నాయుడు మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీయైనా బిజెపి గూర్చే మాట్లాడు తూంది. దేశ పరిపాలనలో అన్ని పార్టీలూ విఫలమయ్యాయి. కాంగ్రెస్ పార్టికి 112 ఎళ్లు నిండిపోయాయి. మృతప్రాయమై పోయిందది కమ్యూనిస్టు పార్టీలు నిన్నటివి; వాటికి లెపన్నది లేదు.బిజెపికి ఇప్పుడు 17 ఎళ్లు వచ్చాయని; 16 ఎళ్ల పడుచుపిల్ల ఏ విధంగా జాగ్రత్తగా ఉండాలో, అదే విధంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. తాము దేశభక్తి గూర్చి మాట్లాడితే, మతతత్వం అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్వేపల్లి రాధాకృష్ణ, పొట్టి శ్రీరాములు, బిజవాడ గోపాలరెడ్డి వంటి మహనీయులకు జన్మనిచ్చిన జిల్లా అని నెల్లూరును ప్రశంసించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా మాజీ జర్నలిస్ట్ పత్తి సుబ్బారావును అద్వానీ ఈ సందర్భంగా సన్మానించారు. బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బి. రామారావు మాజీ ఎమ్పీ బండారుదత్తాత్రేయ, జిల్లా నాయకులు వరదయ్య, సురేష్‌రెడ్డి వేదికపై ఆసీనులయ్యారు.

సినిమా

శ్యాంప్రసాద్‌రెడ్డి చిత్రం

కోడి రామకృష్ణ దర్శకత్వంలో మల్లెమాల సుందరరామిరెడ్డి నిర్మించే భారీ చిత్రంలో చిరంజీవి హీరో. సత్యానంద్ రచయిత, శ్యాంప్రసాద్ రెడ్డి నిర్మాత.

నాగార్జున సాదర ఖర్చులకు వందే

అక్కినేని నాగార్జున మద్రాసు అంబసీరింగ్ కాలేజ్‌లో బి.ఇ. అభ్యసిస్తున్నప్పుడు అతని పాకెట్ ఖర్చులకు తండ్రి అక్కినేని నాగేశ్వరరావు నెలకి వంద రూపాయలే ఇచ్చేవారు.

మృత్యు "ఘాత"



అమితాబ్ బచ్చన్

అట్టహాసంగా విడుదల చేసిన 'మృత్యుదాత' థియేటర్లలో తుస్సుమన్నది. పెట్టెల నుంచి రీళ్లు బయటకు తీసినంత సేపు కూడా సినిమా ఆడక పోవడంతో మళ్లీ పెట్టెల్లో పెట్టి నిర్మాతల ఇళ్లకు పంపించేయాల్సి వచ్చింది. దాని నష్టం నుంచి కోలుకోలేని పంపిణీదారులు ఇప్పుడా చిత్రానికి ఒక నిక్‌నేమ్ పెట్టారు - 'మృత్యుఘాత' అని! నిజంగానే అది వారి పాలిటి మృత్యువుతో సమానమైన ఘాతమే!

రేణుకాసహాని ఆత్మగౌరవం

ప్రముఖ హీరో, నిర్మాత కమలహాసన్ రేణుకాసహానికి ఫోన్‌చేసి 'నువ్వు నేను నిర్మించబోయే సినిమాలో నటించ బోతున్నావు నీ షూటింగు పలానా తేది నుంచి పలానా తేది వరకు మద్రాసులో వుంటుంది, నీకు విమాన ప్రయాణం టికెట్ గూడా రిజర్వు చెయ్యబడింది. షూటింగ్ తేదీకి ఖచ్చితంగా వచ్చెయ్" - అని ముంబాయికి ఫోన్ చేశాడట. కమలహాసన్ పిక్చర్‌లో నటించే అపురూపమైన అవకాశం కోసం అహర్నిశల ఎదురుచూసే హీరోయిన్లు ఎందరో వున్నారు. అనుకోకుండా ఆ అవకాశం చిరునవ్వుల సుందరి రేణుకా సహానీకి కలగటం అదృష్టమే కదా! కాని ఆమె దాన్ని అదృష్టంగా భావించ లేదు. అవమానంగా బాధపడింది. ఎందుచేత నంటే కమలహాసన్ అడిగిన తీరు మర్యాద గాను, రిక్వెస్టు గాను ఆమెకు తోచలేదట. ఏదో ఆర్డరు వేసినట్టని పించిందట. ఏదో అహం ప్రతిధ్వనించినట్లు తోచిందట. ఆమె ఆత్మగౌరవం దెబ్బతిన్న భావన కలిగిందట. "కాస్త ఆలోచించి చెప్తానండి" అని కమలకు ఫోన్లో చెప్పిందట. ఆ తర్వాత సావకాశంగా ఆలోచించిందట. ఏదో బిక్షపెట్టినట్లు ఇచ్చిన అవకాశం ఆమెకు చాలా అవమానకరంగా తోచి బాధించటంతో ఆ ఆఫర్‌ను నిరాకరించాలను కున్నదట, కమలకు ఫోన్ చేసి "క్షమించండి నేను మీ పిక్చర్లో నటించలేను" అని చెప్పేసిందట. ఆత్మగౌరవం విషయంలో రేణుకా సహానీని ఆదర్శంగా మిగతా తారలు తీసుకోవటం మంచిది.

గర్భిణీ స్త్రీలలో హైబిపి తల్లికి, బిడ్డకు ప్రమాదమే!

సుమారు 70 నుంచి 80 మందిలో గర్భధారణ ఏ సమస్యా లేకుండా జరిగి తల్లీ, బిడ్డ క్షేమంగా వుంటారు. మిగతా 20 నుంచి 30 శాతం మందిలో గర్భధారణలో ఏదో ఒక సమస్య తలిత్తు తుంది. రక్తహీనత, హై బిపి, మధుమేహం, పిండం సరిగా ఎదగక పోవడం లేదా బిడ్డ మామూలుగా వుండాల్సిన స్థితిలో లేకపోవడం వంటి సమస్య లెదురౌతాయి ఈ సమస్యలు తలిత్తినప్పుడు. ఎంతో జాగ్రత్తగా డాక్టర్ల పర్యవేక్షణలో గడప వలసి వుంటుంది.

గర్భధారణ సమయంలో కొందరికి హై బిపి వుంటుంది. మాతృ మరణాలలో 15 శాతం ఈ హైబిపి వల్లనే సంభవిస్తున్నాయి. గర్భవతులలో బిపి రీడింగు 140/90 కాని, ఆపైన కాని వుంటే హై బిపి అని లెక్క.

ఎవరిలో ఈ ప్రమాదం?

అందరు స్త్రీలలోనూ తొలి గర్భ ధారణలో సాధారణంగా హైబిపి సమస్య ఏర్పడు తుంది. 18 సంవత్సరాల లోపు లేదా 35 సంవత్సరాల పైన గర్భధారణ జరిగినా; కుటుంబ పెద్దలలో బిపి వున్నా లేదా కుటుంబంలో ఎవరికైనా కాన్పు సమయంలో ఫిట్సు వచ్చి వుండినా; కవల పిల్లలను గర్భంలో కలిగి యున్నప్పుడు; మూత్రాల గర్భం కలిగి వున్నప్పుడు; అధిక శరీరక బరువు వున్న వారిలో; మధుమేహ వ్యాధి వున్న వారిలో ఈ హై బిపి వచ్చే ప్రమాదం ఎక్కువ. అయితే హైబిపి రావడానికి సరైన కారణం ఇదీ అని ఇంత వరకూ నిర్ధారింప బడలేదు.

డాక్టర్ సలహాలు



డాక్టర్ పద్మజారాణి

త్రివేణి హాస్పిటల్
బృందావనం, నెల్లూరు

లక్షణాలు

కాళ్లు, చేతులు, ముఖం వాయడం, బరువు ఎక్కువగా పెరగడం, తలనొప్పి వుండడం.

బిపి మరీ ఎక్కువగా వున్నట్లయితే చూపు మందగించడం, వాంతులు కావడం, పై పొట్టలో నొప్పి రావడం, మూత్రం సరిగ్గా రాకపోవడం.

కొరవ 12 పేజీలో

Golden Opportunity
ADCA (GULF COURSE)
100% Visa Assistance
AUTOCAD & Computer Hardware
NEWTON COMPUTER CIRCLE
Chakali Street, Nellore-1

వారంవారం బంగారం

ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!

ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం తెల్పి, కూపన్ కత్తిరించి జూన్ 30 తేది లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; ఐదు గ్రాముల బంగారు చైన్ బహుమతిగా గెల్చుకోండి. తే 8.6.1997 ది మేము ప్రసారం చేసిన మధ్యాహ్నం తెలుగు సినిమాలో స్టంట్ మాస్టర్ ఎవరు?

సమాధానం కూపన్ నంబరు – 1

పేరు: .....

చిరునామా: .....

.....

వారం వారం బంగారం స్పాన్సరర్: గోల్డ్ పాలెస్
జైన్ దేవాలయం ఎదురుగా, మండపాల వీధి, నెల్లూరు

స్థాపన : 1993 ఆర్ట్స్, కామర్స్ కోర్సులకు ప్రసిద్ధి గాంచిన ఏకైక సంస్థ ఫోన్ : 329746

సిద్ధార్థ అకాడమి జూనియర్ & డిగ్రీ కళాశాల

ఆంధ్రాబ్యాంక్ భవనం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు - 2.

గత నాలుగు సంవత్సరాలుగా డిస్టింక్షన్లు, ఫస్ట్‌క్లాసులతో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న సంస్థ

గత ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో మా విద్యార్థిని "కె. పల్లవి" జిల్లా స్థాయి ర్యాంక్ సాధించడం, ఉత్తమ విద్యార్థి ఉపకార వేతనము పొందడం మాకు గర్వకారణము

భోధించు కోర్సులు
ఇంటర్మీడియట్ C.E.C., M.E.C., (EM & TM) (Jr. & Sr) M.P.C. Tution
డిగ్రీ బి.కాం. (EM & TM) (3 సంవత్సరాలు)

అడ్మిషన్లు మే 20 నుండి ప్రారంభం

ఇతర కళాశాలలో చదువుతూ చేరగోరే వారికి కూడా అడ్మిషన్లు ట్రాన్సఫర్‌కు అవకాశం ఉన్నం

ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ వి. మాధవరావు M.A.,LL.B.,
(ఆర్ట్స్ ప్రిన్సిపల్, సర్వోదయకాలేజీ, నెల్లూరు)

శ్రీ శారదా ఇంగ్లీష్ & తెలుగు మీడియం హైస్కూల్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ) ● ● ● ● ● ● స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు -2. ఫోన్ : 326116

1995-96 ఫలితాలు

X	E.M.	98%
X	T.M.	100%
VII	E.M.	100%
VII	TM..	100%

1996-97 ఫలితాలు

X	E.M.	97%
X	T.M.	97%
VII	E.M.	100%
VII	T.M.	100%

1996-97 ఫలితాలు
VII Class
Dist – II Rank
R. Chaitanya Sravanthi

ఇంగ్లీష్ మీడియం Play Class – X Class

తెలుగు మీడియం- V – X Class

కంప్యూటర్ శిక్షణ ప్రవేశ పెట్టబడినది

అడ్మిషన్లు ప్రారంభమైనవి
బస్సు సౌకర్యం కలదు.

ఇట్లు
కరస్పాండెంట్

శాంతినికేతన్ ఇంగ్లీష్ & తెలుగు మీడియం హైస్కూల్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తించబడిన సంస్థ)

మిలటరీ కాలని, నెల్లూరు -4 Ph : 327373, 323112

The Great Tradition of Unsurpassable Achievement continues Year after Year.

1991 నుండి 1997 వరకు రాష్ట్ర స్థాయి 100 ర్యాంకులలోస్థానాలు పొంది ఉన్న మా విద్యార్థినీ, విద్యార్థులు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మ్యాథ్స్, సైన్స్ లలో సాధించిన మార్కుల వివరాలు గమనించండి.

Year	Student Name		Maths	Science
1990–91	Hari Prasad	(HT No. 255090)	98	92
1991-92	Suneetha	(HT No. 281089)	92	95
1992–93	J. Thirumaleswara Rao	(HT No. 2711077)	99	92
1993–94	C. Nithya	(HT No. 278547)	93	99
1994–95	T.P. Rajesh	(HT No. 289816)	98	98
1995–96	S. Sujay	(HT No. 301811)	100	99
1996–97	S. Karthik	(H.T. No. 312948)	99	96

1991 నుండి 7వ తరగతి జిల్లా స్థాయిలో మా విద్యార్థులు సాధించిన ర్యాంకుల వివరాలు

Year	Student Name	Rank
1990–91	B. Swarupa	II
1992–93	S. Sujay	III
1994–95	B. Suroja Devi	I
1994–95	K. Shobitha Lakshmi	II
1995–96	P. Sumathi	I
1995–96	J. Chaithanya	II
1996–97	Ch. Harish	I
1996–97	Sk. Salauddin	III

1996-97 విద్యా సంవత్సరములో మా విద్యార్థులు ప్రతిభా పాటవాలకు నిదర్శనాలు

పేరు	తరగతి	సాధించిన విజయాలు
యస్. కార్తీక్	10వ తరగతి	జిల్లా సైన్స్ ఫేర్ క్విజ్‌లో ప్రథమ స్థానం.
బి. పెంచల్	10వ తరగతి	జిల్లా సైన్స్ ఫేర్ క్విజ్‌లో ప్రథమ స్థానం.
కె. రఘురాం	9వ తరగతి	జిల్లా సైన్స్ ఫేర్ క్విజ్‌లో ప్రథమ స్థానం.
యస్.కె. మునావర్	9వ తరగతి	ఎలక్ట్రానిక్ సైన్స్ ఎగ్జిబిషన్‌లొ ద్వితీయ స్థానం
కె. మురళి	9వ తరగతి	ఎలక్ట్రానిక్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో ద్వితీయ స్థానం
రుబియా	9వ తరగతి	జాతీయ స్థాయి పెయిటింగ్ పోటీలలో ప్రథమ స్థానం
ఫయాజ్	7వ తరగతి	జాతీయ స్థాయి పెయింటింగ్ పోటీలలో ద్వితీయ స్థానం
రవి కుమార్	9వ తరగతి	జిల్లా కలెక్టర్ గారిచే జిల్లా స్థాయిలో నిర్వహించిన "నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ సొసర్స్" వ్యాస రచన పోటీలలో ప్రథమ స్థానం
రవికుమార్	9వ తరగతి	ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు నిర్వహించిన ఎలక్ట్యూషన్ లో తృతీయ స్థానం.
యస్. కార్తీక్	10 తరగతి	జేసిరెట్ వారుజిల్లా స్థాయిలో నిర్వహించిన టాలెంట్ "ఎగ్జామినేషన్" లో 6వ స్థానం.
బి. పెంచల్	10 తరగతి	పై పోటీలో 10వ స్థానం.
యస్.కె. షబ్‌నా	10వ తరగతి	పై పోటీలో 3వ స్థానం.
యస్. కార్తీక్	10వ తరగతి	ప్రతిష్ఠాత్మకమైన జాతీయ స్థాయిలో "యన్.టి.యస్.ఇ" పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం.
రఘురాం	9వ తరగతి	సిటిజన్ క్లబ్ వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయిలో ద్వితీయస్థానం
రఘురాం	9వ తరగతి	సైన్స్ డే సందర్భం గా నిర్వహించిన వక్తృత్వ పోటీలలో మూడవ స్థానం
యస్. కార్తీక్	10వ తరగతి	జేసిరెట్ వారు నిర్వహించిన క్విజ్ కాంపిటేషన్‌లో మూడవ స్థానం
జగదీష్	9వ తరగతి	జేసిరెట్‌వారు నిర్వహించిన క్విజ్ కాంపిటేషన్‌లో మూడవ స్థానం
కిషోర్	9వ తరగతి	జేసిరెట్ వారు నిర్వహించిన క్విజ్ కాంపిటేషన్‌లో మూడవ స్థానం.

పై మా విద్యార్థుల ఘన విజయాలకు LKG నుండి క్రమ శిక్షణతో కూడుకున్న ఉత్తమ ప్రమాణాలలో విద్యాబోధన అందించడమే కారణం. ఇంతకు మించి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా సంస్థ నుండి కోరేది ఏముంది ?

అడ్మిషన్ల కొరకై సంప్రదించండి L.K.G. to X th Class (E.M.) & VI to X (T.M.)

పదవ తరగతిలో ఘనవిజయం సాధించిన మా విద్యార్థులు మాచే స్థాపించబడిన "శాంతినికేతన్ జూనియర్ కాలేజి" లో ఇంటర్మీడియట్ చదివి మొదటి బ్యాచ్‌లో మా విద్యార్థిని "సి. నిత్యా - 91.63% శాతం" మార్కులతో ఘన విజయం సాధించినదనదని తెలుపుటకు సంతోషిస్తూ అదే విజయం సాధించుటకు ఇంటర్మీడియట్ మా కళాశాలలో చేరి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి.

ఇంటర్‌మీడియట్ అడ్మిషన్లు కొరకై సంప్రదించండి

నటించడం కష్టమంటున్న అమితాబ్



చాలా కాలం తర్వాత మళ్లీ నటించడం మొదలు పెట్టిన అమితాబ్ బచ్చన్ నటన గూర్చి అభిప్రాయం అడిగితే "నేను మధ్యలో విరామం ఇవ్వకుండా నటిస్తూనే వుంది వుంటే, నటన ఎంతో తేలికైనది అని చెప్పి వుండేవాడ్ని; కాని కొంత కాలం మానేసి మళ్లీ నటించ బోవడంతో ఇప్పుడు చాలా కష్టంగా వుంది. అలవాటు తప్పితే అంతే కదా? అన్నాడు.

ఇళయరాజా పద్ధతి!

పాటలను ట్యూన్ చేయడంలో సంగీత దర్శకులు ఒక్కొక్కరిది ఒక్కో పద్ధతి. ఇళయరాజా తనకు మంచి మూడ్ వచ్చినప్పుడే శ్రవణానందకరమైన బాణీలు కూరుస్తారు. ఇళయరాజా ఎక్కువగా వరుసలు కూర్చేది ఆయన భవనం కాంపౌండ్‌లో చెట్టుకు వేలాడదీసిన ఉయ్యాలలో. ప్రతిరోజూ ఉదయం పూట ఒక గంట పాటు దీర్ఘాలోచనా నిమగ్నుడై ఆ ఊయలలో ఊగుతుంటారు. అప్పుడు తోచిన ట్యూన్‌కు వెంటనే నోటేషన్స్ వ్రాస్తారు. అందుకనేమో ఆయన సినిమా సంగీతంలో కొత్త పుంతలు తొక్కుతున్నారు.

పాత సంగతులు

పాత విలన్ రాజనాలకు ఎప్పుడూ ఏ రాజకీయ పార్టీ పట్ల సదభిప్రాయం లేదు. ఎందుకని అడిగితే "పల్లురాల గొట్టుకోవడానికి ఏ రాయి అయితేనేం? అనేవారు. సినిమాల్లో రాక మునుపు రెవిన్యూ శాఖలో ఉద్యోగం చేసే రాజనాల సంఘ సంస్కరణల గూర్చి బోధించే నాటకాలలో పాల్గొనేవరికి ఆయన్ను కమ్యూనిస్ట్ అని అధికారులు భావించారు. కొన్నాళ్లు సస్పెండ్ చేసి మళ్లీ ఉద్యోగం ఇచ్చారను కోండి. ఆయన Confidential sheet లో "He thinks we can earn more money through his tories than the government services" అని పై అధికారులు వ్రాశారని రాజనాలకు తెలిసింది. 'ఔనా.... Why not I cash my talents' అనుకొంటూనిమో సినిమాల్లో ప్రయత్నించడానికి మద్రాస్ మైల్ ఎక్కారాయన.

ఐశ్వర్య నవ్వు చూసి మూర్ఛపోయిన అబ్బాస్

"నేనింత వరకు ఎంతో మంది అంగకన్యలను చూసి వుంటానే గాని ఐశ్వర్యరాయ్‌లా నన్ను ఆకర్షించిన యువతి మరెవరూ లేరు" అంటున్నాడు అబ్బాస్. అతను ఆమెతో మాట్లాడలేదట గాని, ప్రయత్నించి వుంటే మాటలు తడబడేవట. ఆమె చిరునవ్వు విరజిమ్మి నపుడు కాసేపు అలాగే మూర్ఛిల్లి పోతే బావుణ్ణు అనిపించింది. నా ప్రక్కన ఐశ్వర్యను హీరోయిన్ ఎంపిక చేస్తే పైసా పారితోషికం లేకుండా నటిస్తానంటున్నాడు అబ్బాస్. విశ్వ సుందరిలోని ఏ అంశాలు అబ్బాస్‌ను కట్టిపడేసాయో?

నేను రెబల్ కాదు!

హిందీ పరిశ్రమలో మనీషా కొయిరాలాకు రెబెల్ స్టార్ అని పేరు. అది ఆమె పాత్రల వల్ల వచ్చిన పేరు కాదు; వ్యక్తిగత ప్రవర్తన వల్ల వచ్చింది. తనకు నచ్చిన వాడితో పబ్లిక్‌గా భుజం మీద చెయ్యి వేసి తిరిగేయ గలదు మనీషా; పదిమంది ఎదుట విస్కి సిప్ చేయడానికి వెరవుండదు. షూటింగ్‌లకు అమ్మనో, అమ్మమ్మనో తోడు తెచ్చుకునే అలవాటు లేదు. తననెవరైనా తప్పుపడితే ముఖానే కడిగేస్తుంది. అందుకే ఆమెకు రెబల్ అనే పేరొచ్చింది.

అయితే తాను రెబల్‌ను కాదంటూంది మనీషా. స్త్రీ హక్కులు తెలిసి ప్రవర్తిస్తాను కాబట్టి నన్నట్లా అపార్థం చేసుకొంటున్నారు. స్త్రీ బలహీనురా లంటే నేనొప్పుకోను. ఆ చులకనతోనే నా ప్రవర్తనను విడ్డూరంగా చూస్తున్నారు. కాని నేను పెరిగిన వాతావరణంలో స్త్రీకి సమాన ప్రాధాన్యత వుంది. మా అమ్మమ్మ ఒంటరిగా హార్వర్డ్ వెళ్లి చదువుకున్నది; స్త్రీ ఇల్లు దాటకూడదనే పాత రోజుల్లోనే ఆమె సిగరెట్లు త్రాగేది. మా అవ్వ గుర్రం స్వారీ చేసేది. మా ఇంటి పద్ధతి అదీ. అది వీరికి అర్థంకాక నన్ను వింతగా చూస్తున్నారు అన్నారు మనీషా కొయిరాలా.

డింపుల్‌కు షాక్

మృత్యుదాత నిర్మాతలు డింపుల్‌కు పెద్ద షాక్ ఇచ్చారు. జైపూర్‌లో సినిమా విరుదల సందర్భంగా జరిపే సభకు ఆమెకు ఇన్విటేషన్ పంపుతూ - మిమ్మల్ని సినిస్టార్‌లతో కలిపి తీసుకవెళ్తాం అని వ్రాశారట. అది చదివిన డింపుల్‌కు దిమ్మ తిరిగిపోయింది. తనకు తానెవరో అర్థంకాక పిచ్చి చూపులు చూడవలసి వచ్చిందట పాపం! ఆ నిర్మాతలకు డింపుల్ ఎవరో తెలియదా?



నెల్లూరుసంగతులు

మంత్రి తప్పుకు నిండు ప్రాణం బలి

సాంకేతిక చదువుల మంత్రి శ్రీ పరసా రత్నం చేసిన ఒక చిన్న పొరపాటు ఒక తెలుగుదేశం కార్యకర్త ప్రాణం తీసింది 17 తేది ఉదయం జరిగిందీ దుర్ఘటన.

నాయుడుపేట ప్రక్కనే వుండి నరసారెడ్డి ఖండ్రిగ గ్రామంలో జన్మభూమి పనులకు గ్రీన్ సిగ్నల్ చెప్పడానికి రత్నం వెళ్లారు; పెంకాయ కొట్టి, తిరిగి రాబోయే సమయంలో ఆ పని కోసం తెప్పించి వుండిన మట్టి త్రవ్వే ఎక్స్‌వేటర్ కన్పించిందట. దాన్ని తాను తోలుతున్నట్లు ఫోటో తీయమని ప్రెస్‌వాళ్లకు చెప్పి, పైకెక్కాడట. వుట్టి ఫోజు ఇచ్చి, దిగేసి వుంటే ఏ గొడవా వుండక పోను. కాని చేతులు పురపుర మనడంతో బక్కెట్ కంట్రోల్ హ్యాండిల్‌ను కదిలించాడట. టన్నుకు పైగా బరువుతో, రాక్షస హస్తం వలె వుండే ఆ బక్కెట్ పైకి లేచి, దబ్బున క్రింద పడిందట. దురదృష్టవశాత్తు అక్కడా సమయంలో నిలబడి వుండిన ధర్మయ్య శెట్టి అనే తెలుగు దేశం కార్యకర్త నెత్తిన పడిందది. అతడి గావుకేక విని, భయపడి పోయి, మంత్రిగారు ఆ హ్యాండిల్‌ను పైకి క్రిందకు కదిలించాడట. దానితో అది ఆ అభాగ్యుడ్ని నలిపి పారేసింది. శరీరం ఆనవాళ్లు కూడా కన్పడ కుండా మాంసం ముద్ద వలె మారిపోయాడు.

స్థానిక తెలుగు దేశం నాయకులు ప్రమాదం పసిగట్టి, మంత్రిని కారెక్కించి పంపేసి, చనిపోయిన ధర్మయ్య శెట్టి భార్యకు అప్పటి కప్పుడే నష్టపరిహారం చెల్లించి, ప్రెస్‌వారి నుంచి ఫోటో ఫిల్ములు పెరుక్కొని, వార్త వ్రాయకుండా వారిని 'సంతృప్తి' పరచి, ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చిప్ అన్పించేశారు. అక్కడే వుండి, ఆ ఘోరం తిలకించిన ఎస్‌ఐ, ఎమ్మార్వోలు కూడా ఇది తమ దృష్టిన పడనట్లే కళ్లు మూసేశారు.

అయితే ఈ సంగతి నాయుడుపేట టౌనంతా గుప్పున పొక్కడంతో మాజీ మంత్రి పసల పెంచలయ్య మంత్రి రత్నం రాజీనామా చేయాలని, అతడిపై కేసు పెట్టాలని రచ్చ ప్రారంభించారు. కాని అధికారం వుండేది తెలుగు వీరుల చేతిలో కావడంతో ఆయనది అరణ్య రోదనే అయ్యింది. ఏ పోలీసధికారీ ఆ వూసే ఎత్తుకో లేదు. పోలీసు కేసు పట్టడానికి మంత్రా, మజాకానా?

సోనియాను కలువనున్న వివేకానందరెడ్డి

నెల్లూరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి రేపు 13 తేది రాజీవ్‌గాంధీ సతీమణి శ్రీమతి సోనియాను కలవబో తున్నారు. రాష్ట్రంలో దాదాపు 50 మంది కాంగ్రెస్ మునిసిపల్ ఛైర్మన్ల తరపున ఆమె వద్దకు ఒక రాయబారం నడపబో తున్నాడు వివేకానంద రెడ్డి; 13 తేది వివేకా వంటరిగా తనను కలవడానికి అపాయింట్‌మెంట్ ఇచ్చారామె. ఆ ప్రక్కరోజు 50 మంది ఛైర్మన్లకూ దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, మునిసిపల్ ఛైర్మన్ల సమస్యలు వివరించి; క్రియాశీలక రాజకీయాలలోకి రావలసిందిగా ఆమెను ఆహ్వానించడం ఈ ఢిల్లీ పర్యట పేద్దేశ్యం.

గునుపాటి రామచంద్రా రెడ్డి కన్నుమూశారు

పాతకాలం పెద్ద కాంట్రాక్టరు, మాజీ శాసన మండలి సభ్యుడు, కాంగ్రెస్ ప్రముఖుడు, నీరుప్పు మారాజా శ్రీ గునుపాటి రామచంద్రా రెడ్డి కన్నుమూశారు, దాదాపు ఆరు నెలలగా అనారోగ్యంతో బాధపడుతున్నా రాయన. పెద్ద వయస్సు కావడంతో కోలుకోలేక పోయారు. 29 తేది ఉదయం తమ స్వగృహంలో చివరి శ్వాస విడిచారు.

రామచంద్రా రెడ్డిగారు పులి వలె బ్రతికిన అదృష్ట జాతకుడు. దొడ్ల సుబ్బారెడ్డి తరంలోనే కాంట్రాక్టు రంగంలోకి ప్రవేశించిన ఆయన్ను లక్ష్మీదేవి కరుణించింది. స్వల్పకాలంలోనే బిల్లలోని కుబేరులలో ఒకరుగా ఎదిగారు. కాసు బ్రహ్మానంద రెడ్డి హయాం నుంచి ముఖ్య మంత్రుల స్థాయిలో పలుకుబడి సంపాదించారు. అటువంటి బంగారు పిచుక తనకు తోడుంటే మేలని భావించి 1970లో అప్పటి మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి ఆయన్ను ఎమ్మెల్సీగా గెలిపించారు. ఆ తర్వాత ఎన్టీఆర్ వచ్చి శాసన మండలి రద్దు చేసేవరకు ఆ పదవి ఆయన్ను వదల లేదు.

పోమిల ప్రాజెక్టు విధులు నిర్వహించి, కంపుస్థాపన జరిపించడంలో గునుపాటి, జలగం వెంగళరావుల ప్రీతి పాత్రులుగా పనులు పుపకరించిం దనాలి. కాని అదే పోమిల కాంట్రాక్టర్‌గా ఆ తర్వాత ఆయన వివాదస్పదుడైనాడు. నెల్లూరు టిటిడి కళ్యాణ మండపం, కోవూరు షుగర్ ఫ్యాక్టరీ గునుపాటి కృపి

కొరవ 8 పేజీలో

సామెత తికమక – 4

కాలువలో నీరు పల్లానికి పరుగెడును. మనిషి మాటలోని నిజం ఎంతో చెప్పుతెరుగును.

పై వాక్యాలలో ఒక సామెత దాగివుంది; కనిపెట్టి ఇన్‌ల్యాండ్ లెటర్ మీద వ్రాయండి; లేదా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; విజేతలలో ఒకరికి రు.25ల పారితోషికం అందుతుంది.

సామెత తికమక – 4
జమీన్‌రైతు, నెల్లూరు – 4

అమ్మకము – బాడుగలకు

శేషసాయి టవర్సులో, నర్తకి సినిమా హాలు వద్ద అమ్మకమునకు / బాడుగలకు షాపు రూములు కలవు. వివరములకు

Ln. SSV. రామమోహనరావు
D. కన్నయ్య
Phone: 326712

వారంవారం బంగారం

ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!

ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం తెల్పి, కూపన్ కత్తిరించి జూన్ 30 తేది లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; ఐదు గ్రాముల బంగారు చైన్ బహుమతిగా గెల్చుకోండి. తే 15.6.1997 ది ఆదివారం ప్రసారమయ్యే ఎసిఎన్ సంగతులలో ఎన్ని వార్తలు వచ్చాయి?

సమాధానం [ ] కూపన్ నంబరు – 2

పేరు: .....

చిరునామా: .....

.....

వారం వారం బంగారం స్పాన్సరర్: గోల్డ్ పాలెస్
జైన్ దేవాలయం ఎదురుగా, మండపాల వీధి, నెల్లూరు

స్థాపితం: 1979 ఫోన్: 327595

శ్రీ బాలాజి విద్యాలయం

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందినది)

ఇంగ్లీష్ మీడియం హైస్కూలు ◆ ◆ ◆ బాలాజినగర్, నెల్లూరు -2

ఏ.సి. నగర్, బాలాజినగర్ ప్రాంతీయుల కొరకు 1979వ సంవత్సరములో స్థాపించబడిన మొట్టమొదటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 'శ్రీ బాలాజి విద్యాలయం' తన నిరంతర కృషిని, విద్యారంగంలో తనకు గల విశిష్ట అనుభవమును తమ ద్వారా మరొకసారి నిరూపించిన 7వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ బృందమునకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేయుచున్నది.

1997 వ సంవత్సరములో నిర్వహించబడిన 7వ తరగతి కామన్ ఎగ్జామినేషన్ మరియు 10వ తరగతి పబ్లిక్ — ఎగ్జామినేషన్‌లయందు విజయ దుందుభి మ్రోగించిన మా విద్యార్థుల విజయ పరంపరను పరిశీలించండి.—

7వ తరగతి

పరీక్షకు హాజరైన మొత్తం విద్యార్థులు	:	59
600 మార్కులకు 500 మార్కులు నుండి 534 మార్కులు పొందిన విద్యార్థులు	:	23
450 నుండి 499 మార్కులు పొందినవారు	:	21
400 నుండి 449 మార్కులు పొందినవారు	:	13
340 నుండి 399 మార్కులు పొందినవారు	:	2

కృషితో నాస్తి దుర్భిక్షం

10వ తరగతి

పరీక్షకు హాజరైన మొత్తం విద్యార్థులు	:	48
Ist క్లాసు సాధించినవారు	:	35
IInd క్లాసు సాధించిన వారు	:	6
IIIrd క్లాసు సాధించిన వారు	:	4

ఇది అడ్మిషన్ల కొరకు ఇచ్చిన ప్రకటన కాదు. మా నిర్విరామ కృషిని విద్యారంగంలో మాకున్న అనుభవమును, మా విద్యార్థుల ప్రతిభను పట్టణ ప్రజలకు తెలియజేసి మా విద్యార్థులకు స్ఫూర్తిని కల్పించాలన్నదే మా సంకల్పం.

డి. విఠల్‌రావు
కరస్పాండెంట్

డిసిసి చాకిరికి మంచి నౌకరే దొరికాడు!

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీ సివి శేషారెడ్డి ఎన్నికైనారు. ఇది ఎన్నిక కాదు, ఎంపిక అని గిట్టనివారు గొణుగితే గొణుగారు కాని – ఆ పోస్టుకు మాత్రం మోస్ట్ సూటబుల్ వ్యక్తి సివి శేషారెడ్డి. విరామ మెరుగని కాంగ్రెస్ సేవకు డాయన. దాదాపు నలభై ఏళ్ల నుంచి చాకిరీ తప్ప సుఖ మెరుగదు. రెండుసార్లు



ఎమ్మెల్యేగా గెల్చినా క్షణం తీరిక అనుభవించ లేదు. ఎప్పుడూ జనాన్ని వెంటేసుకొని, కాగితాల కట్టలు చేత పట్టుకొని పోలీస్ స్టేషన్ల చుట్టూ, అధికారుల ఇళ్ల చుట్టూ తిరగడానికే పొద్దు సరిపోతుంది. ఒక రోజు కాదు, ఒక రాత్రి కాదు – జీవితమంతా అదే తరహా!

ఆయన జాతక మహిమ ఎటువంటిదో కాని ఈ డిసిసి కిరీటం కూడా అదే తీరులో తయారైంది. తెలుగు వీరుల చేత చావుదెబ్బలు తినే కాంగ్రెస్ వాదులంతా జిల్లా అంతటి నుంచి సివి ఇంటి ముంగిట క్యూ కట్టబోతారిక. వారికి ఫస్ట్ ఎయిడ్ చేసి, కట్లు కట్టి పంపడమే డిసిసి అధ్యక్షుడి డ్యూటీ. అంతతో సర్వీస్ అయితేనే పదవిలోనూ 'సెన్సేస్'! సోమరితనం పాటించినా ఎందుకొచ్చిన చిక్కని ముఖం చాటేసినా ఆ పదవి వ్యర్థం. పెద్ద పదవి వచ్చింది కదా, అనుభవిద్దాం అని ఆశపడ్డాడేమో తెలియదు కాని – అది అరవ చాకిరి చేయల్సిన నౌకరి అయిపోవడం సివి దురదృష్టం. గెల్చిన ఈ నాలుగు రోజులలోనే ఆ సంగతి బాగా అర్థమై వుంటుంది సివికి.

నేదురుమల్లి మర్రివృక్షమే

మర్రి చెట్టు క్రింద మరే మొలకా మొలవదని సామెత. జిల్లా కాంగ్రెస్ వనంలో శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి అటువంటి మర్రివృక్ష సమానుడు. ఈ పార్టీ ఎన్నికలలో అది మరొకసారి రుజువై పోయింది. ఆ చెట్టు కొమ్మల పైన గూడు కట్టుకొని కాపురం చేయల్సిందే తప్ప, చెట్టు క్రింద మొలకగా తలెత్తే అవకాశం మరొకరికి దక్కదని రుజువు చేసేశారు. రిటర్నింగ్ అధికారుల నుంచి డిసిసి అధ్యక్షుడి వరకు జనార్దన రెడ్డి శంకులో పోస్తేనే తీర్థమైంది.

యానాదిరెడ్డి కాళ్లబేరం

స్వంతంగా, స్వతంత్రంగా వ్యవహరించాలని; జనార్దన రెడ్డితో నిమిత్తం లేకుండా వుండాలని కావలి ఎమ్మెల్యే యానాదిరెడ్డి ప్రయత్నించాడు కాని – ఆ ప్రయత్నం పల్ల ఆయనకు పదవులు సంగతి దేముడెరుగు, కనీసం పార్టీ సభ్యత్వం కూడా చేజారి పోయింది. కాళ్ల బేరానికి వచ్చి, ఫోన్‌లో బ్రతిమ లాడుకున్న తర్వాతనే ఆయన చచ్చిచెడి తానూ కాంగ్రెస్ సభ్యుడనే నన్నించు కున్నాడు; ఆ తర్వాత ప్రయాసపడి పిసిసి సభ్యుడయ్యాడు.

జనార్దనరెడ్డి శంఖులో పోస్తే నే తీర్థం అన్నట్లు జరిగాయి జికాం ఎన్నికలు

హనుమంతుడి ముందు కుప్పి గంతులంటారే – అటువంటి సర్కస్ ఫిట్ చేశాడు యువజన నాయకుడు కోటంరెడ్డి శ్రీధర రెడ్డి. ఎంతైనా హనుమంత రావు శిష్యుడు కదా? శ్రీధర్ కినుకకు కారణం – అతడ్ని, అతడి అనుచరులను కాంగ్రెస్ సభ్యులుగా గుర్తించక పోవడం. నీ జాబితా అసలు పిసిసి ఆఫీసుకే చేరలేదు, పోస్టల్ మిస్ అని చెప్పారు. దానితో ఇందిరా భవన్ మీద నల్లజెండా ఎగురవేసి ఒక రోజు, ధర్నా చేసి మరో రోజు నిరసన ప్రకటించారు. ఎంత గొంతు చించుకొని అరచినా నీరునొప్పి తప్ప ఫలితం దక్కలేదు; కాకి అరుస్తూనే వుంటుంది, కరవాడు ఎండుతూనే వుంటుంది అన్నట్లు జరిగి పోయాయి డిసిసి ఎన్నికలు.

మూడాసు మనోవేదన

అరచి, ఆగం చేసి సాధించేది ఏమీ లేదన్న నిస్పృహతో మౌనంగా వుండి పోయాడు – మాజీ ఎంఎల్సీ మాదాసు గంగాధరం. ఆత్మకూరు వియోజక వర్గానికి సంబంధించి వూరూరు తిరిగి కాబోక్తంగా సభ్యులను చేర్పించారు గంగాధరం; కాని పరా మామూలుగా అవి అదృశ్యమై పోయాయి. ప్రపంచ మంతా ఎలుకెక్కి చుట్టి క్రమపడిన విఘ్నేశ్వరుడి కంటి శిష్యుడి చుట్టూ ఒక చుట్టు తిరిగేసి తన సంచార ఫలం పొందిన సుబ్రహ్మణ్యేశ్వరుడి వలె – ఒక్క ఓటూ చేర్చకుండా, జనార్దనరెడ్డి చలవతో ఆత్మకూరు మంచి పిసిసి సభ్యత్వం కొట్టాడు పూసల రంగయ్య.

వివేకాకు సంకటం

కాంగ్రెస్ ఎన్నికలు జరిగేనా,

కొరవ 12 పేజీలో

PHILIPS

కలర్, B/W టీవీలు, రేడియోలు, స్టీరియోలు, కారు స్టీరియోలు, మిక్సీలు, ఐరన్‌లు, షేవర్లు, జ్యూసర్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్‌లు

ఆథరైజ్‌డ్ డీలరు ఫోన్: 323446

S.S. పాయింట్

రమాకాంత్ లాడ్జి ఎదురుగా, ట్రంకురోడు, నెల్లూరు

జాతీయ అవార్డుగ్రహీత టాబు



మొన్న మొన్నటి వరకు చిన్ని చిన్న పాత్రల్లో తన పాండిత్యాన్ని విరూపించు కొంటూ వుండిన హిందీ నటి 'టాబు', ప్రముఖ హిందీ చిత్ర దర్శకుడు గుల్జార్ నిర్మించిన 'మాచిస్' చిత్రంలో హీరోయిన్‌గా నటించింది. ఒక శరణార్థిగా ఆశ నిరాశల మధ్య కొట్టాడుతూ తన ప్రియుని రాక కోసం ఎదురుచూస్తూ, అతను వచ్చి తనను ఉగ్రవాదుల బారి నుండి విడిపిస్తాడని ఆశిస్తూ, అతను రాకపోవటంతో తిరుగుబాటు చేసిన విప్లవ వనిత పాత్రలో టాబు నటించింది. ఈ పాత్ర పోషణకు ఆమెకు ఈ సంవత్సరం ఉత్తమ నటి జాతీయ అవార్డు బహూకరించ బడింది.

రజనీకాంత్‌కు అవార్డు లెందుకు రాలేదు?

తమిళనాడులో సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు విపరీతమైన ఫాలోయింగ్ వుంది. రాష్ట్రంలోని ప్రజలు ఆయన్ను అభిమానించడంతో పాటు ఆరాధిస్తారు. గత ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో టిఎంసి - డిఎంకె కూటమికి మద్దతివ్వమని ఒకే ఒక టివి ప్రకటన చేస్తే, ఆ పార్టీలకు జనం ఓట్ల వర్షం కురిపించారు. అటువంటి గొప్ప నటునికి ఇప్పటి వరకు ఏ ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వం గాని ఒక్కసారి కూడా ఉత్తమ నటునిగా అవార్డు ఇచ్చి సత్కరించలేదట. సినీ పరిశ్రమకు వచ్చి 22 ఏళ్లయినా, ఒక్క అవార్డు రాకపోయినా ప్రజలిచ్చే సినిమా హిట్ల రివార్డులే తనకు చాలని రజనీకాంత్ సరిపుచ్చుకొనే వారు. కరుణానిధి ప్రభుత్వం వచ్చాక ఈ యేడాది ప్రకటించిన మన నంది పైపుప్రభుత్వ అవార్డుల్లో "ముత్తు" సినిమాలో బహుబేషుగ్గా నటించినందుకు రజనీకాంత్‌ను ఉత్తమ నటునిగా అవార్డు ప్రకటించారు. మే 16 తేది ఈ అవార్డును కరుణానిధి చేతుల మీదుగా మహదానందంతో రజనీ అందుకొన్నారు. 22 ఏళ్లుగా సినిమాల్లో నటిస్తూనే ఉన్నా నిజంగానే రజనీకాంత్ అవార్డు స్థాయి నటనను ప్రదర్శించ లేదంటారా? ఈ యేడాది అవార్డు రావడానికి రాజకీయం కారణం కాదుగా!

రవీ దర్శకుడయ్యాడు!

హిందీలో ఎవర్‌గ్రీన్ హీరో రిషికపూర్‌కు ఈ మధ్య అవకాశాలు తగ్గాయి. గోళ్ళు గిల్లు కొంటూ ఇంట్లో కూర్చోలేదుగా? సొంత బ్యానర్ ఆర్.కె. ఫిలిమ్స్ పతాకంపైన, దర్శక అవతారం ఎత్తి చిత్ర నిర్మాణాన్ని చేపడుతున్నాడు. మామూలుగా ఆర్.కె. ఫిలిమ్స్ చిత్రాల్లో హీరోలుగా కపూర్ వంశస్థులే నటించడం రివాజు. దానికి భిన్నంగా ఈ చిత్రంలో వివేచ్‌ఖన్నా కుమారుడు అక్షయ్‌ఖన్నా హీరో

'చందన'తో కొత్తచదువులు ప్రారంభించండి!

అభినందనగా బహుమతులూ అందుకోండి!





అన్ని స్కూళ్ల యూనిఫారాలూ అత్యంత సరసమైన ధరలకే – మన్నిక, నాణ్యత, చవకధర, కోరుకున్న శ్రేణి!

ప్రతి కొనుగోలు పైనా ఆకర్షణీయమైన బహుమతి – ఎంత ఎక్కువ కొంటే అన్ని అందమైన కానుకలు

మగవారి మగసిరిని ప్రతిఫలింపజేసే మనోహర డిజైన్లలో షూటింగ్‌లు, షర్టింగ్‌లు విస్తృతంగా వచ్చి వున్నాయి.

రేమాండ్స్, డిగ్‌జామ్, విమల్, సియారాం, గ్వాలియర్, మఫత్‌లాల్, తదితర మిల్లుల వస్త్రాలన్నీ లభ్యం.

చీరల సంగతి ప్రత్యేకంగా చెప్పాలా – మీరు కోరినవి, కోరుకున్నవన్నీ రెడీ!

హోల్‌సేల్ ధరలకే రిటైల్ అమ్మకం చేసే ఏకైక సంస్థ

రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

చందన శారీ మందిర

లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూం

పెనాకిసి సూపర్ మార్కెట్ - G.T. రోడ్

నెల్లూరు

60ఏళ్ల క్రితం జమీన్‌రైతు

నెల్లూరు ముచ్చట్లు

అబ్బాయి నాయుడు ఎం.ఏ. రావు సాహెబు గారు, గోవింద రెడ్డి, పొణకా రావు సాహెబు గారికిన్నీ, రామచంద్రా రెడ్డి, బెజవాడ సిద్ధిలు గారికిన్నీ, అధికార క్లబ్‌లో విందు జరిపారట. మిత్రులకు బిరుదు ప్రసాదిత సంతోష సూచకంగా పద్నాలుగు లక్షల ప్రజాసామాన్యం గల బాహ్య ప్రపంచ ముందుగా పది మంది అధికార్లకు సంబంధించిన అఫిషియల్ క్లబ్బులో ఎందుకు నెరవేర్చ వలసి వచ్చిందో ఈ చాంద్రాయణ వ్రతం? బహుశా బాహ్య ప్రపంచంలో ఈ బిరుదుల సరుక్కు వెల లేక పోవడమే కారణంగా వుంటుంది కాబోలు?

* * *

నెల్లూరు మునిసిపాలిటీని కాంగ్రెస్ వశపరచు కొంటుందా? కొనదా? అనే ప్రశ్నను కమిటీదారు ఇంకా తేల్చలేదు. ఓటర్ల లిస్టు మిగిలి పోతున్నది. ప్రవేశించేట్టుంటే ముందుగానే కార్యక్రమం దెయ్యాలి. జాగ్రత్త పడకపోతే అపనిందలు తప్పవు సుమా?

* * *

28 బిడ్డలు గల తండ్రి

పేపర్దు అనే ఆయన వయస్సు 82 ఏండ్లు. 2 మారులు వివాహం జరిగింది. మొదటి భార్య వల్ల 10 మంది మొగ పిల్లలు, 10 మంది ఆడపిల్లల కలిగారు. రెండవ భార్య వల్ల 4 గురు మొగపిల్లలు, 4 గురు ఆడపిల్లల కలిగారు. మొదటి బిడ్డకు ఇప్పుడు 65 ఏళ్లు.

పులుల పెండ్లి

మైస్రభూపురలో ఒక పెద్ద ఆడ పులికి, ఒక మొగ పెద్దపులికి 150 పౌనులు ఖర్చుపెట్టి వివాహం జేశారు. ఆడ పెద్దపులి ప్రీతిని షాపా ఎస్టేటుకు చెందినది. ఆ ఎస్టేటు వారే మొగపులిని గూడా కొనిరి.

మునిసిపల్ భవనంపై జాతీయ పతాకం ఎగురవేయ కూడదు

మునిసిపాలిటీ భవనముల మీద గాని, స్థానిక సంస్థల భవనముల మీద గాని, జాతీయ పతాక మనబడు జెండాను విడిగా గాని, బ్రిటిష్ వారి యూనియన్‌కు జెండాతో కలిపి గాని ఎగుర వేయకూడ దనియు, అట్టి జాతీయ పతాకమును ఆ భవనములపై

ఒకవేళ మునిసిపాలిటీలోను, లోకలు బోర్డులోను అట్టి జాతీయ పతాకమును తమ భవనములపై వెలకొల్ప వలెనని తీర్మానించెను.

నెల్లూరు సంగతులు

6 పేజీ తరువాయి

ఫలితాలే. కొంత కాలం ఆయన బిడిత సభ్యుడు. ఇందుకూరుపేట ఫిర్కాలో కొన్ని దశాబ్దాల పాటు గునుపాటి మాటే వేదవాక్కుగా చలామణి అయ్యింది. అక్కడి రూరల్ బ్యాంకు ఆయన పుణ్యమే. తాను కాంట్రాక్టర్‌గా ఎదగడమే కాక, తన కుటుంబీకులనూ తనతోపాటు ఉన్నతికి తెచ్చారు. ఆ తర్వాత జివిఆర్, తిక్కవరపు సుబ్బరామ రెడ్డి వంటివారు సంపదలో ఆయన్ను మించి పోయారు.

ఆయన వయస్సు 80 సంవత్సరాలు; ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. కుమారులు – పద్మనాభ రెడ్డి, శ్రీధర్ రెడ్డి కూడా కాంట్రాక్టర్లే. వారి కుటుంబానికి మా సానుభూతి.

జన్మభూమికి విజిలెన్స్ గ్రహణం

జిల్లాలో అమలు జరుగుతున్న జన్మభూమి పనుల నాణ్యతను పర్యవేక్షించ డానికి కలెక్టర్ డాక్టర్ సాంబశివ రావుగారు ఒక విజిలెన్స్ కమిటీ నియమించారు. ఎందువల్లో వారు కేవలం నెల్లూరు టౌన్ మీద మాత్రమే తమ ప్రతాపం చూపిస్తున్నారు. ఎక్కడే పని మొదలైనా వీరు కంకర నాణ్యత నుంచి పరిశీలించ బోవడంతో కాంట్రాక్టర్లు హడలి చస్తున్నారు. ఎక్కడి పనులక్కడ ఆగిపోయాయి. నెల్లూరు టౌన్‌కు కేటాయించిన నిధులతో పనులు మంజూరైతే – లక్షన్నర పని సైతం జరగలే దిప్పటి వరకు. కౌన్సిలర్ కెవి రాఘవరెడ్డి ఒక్కడు మాత్రం వారు నిర్దేశించిన ప్రమాణాలలో పనులు పూర్తి చేశాడట.

కాంట్రాక్టు పనుల మీద ఈ మాత్రం అదుపు వుండడం చాలా అవసరం. కలెక్టర్ మంచి నిర్ణయమే తీసుకొన్నాడు. కాని అది సర్వత్రా అమలు జరిగితేనే ఫలితం. తెలుగు దేశం ఎమ్మెల్యేలు గట్టిగా దబాయించే పరిస్థితులున్న ఆత్మకూరు వంటి చోట్లకు వీరు వెళ్లడమే లేదట. అక్కడ ఇసుకపైన సిమెంట్ చల్లి పనులు చేశామన్పిస్తున్నా పట్టించు కొనేవారే లేరట.

కలెక్టర్ గారూ – ఒక కన్ను అటు కూడా వేయండి సార్!

కలెక్టరేట్ సమరం కొనసాగుతూనే వుంది

నెల్లూరు కలెక్టరేట్‌లో అధికారుల మధ్య వర్గాలేర్పడి, విభేదాలు పెరిగి, వివాదాలు ముదిరి, మంచి రసపట్టులో వుంది పరిస్థితి. కలెక్టరు, జాయింట్ కలెక్టర్ల మధ్య సత్సంబంధాలు లేవు. ఆయన ఎడ్డెం అంటే ఈయన తెడ్డెం అంటున్నారట. రభస బయటకు పొక్కకుండా వుండ డానికి అభివృద్ధి కార్యక్రమాలు, ఎక్సైజ్ వ్యవహారాలు కలెక్టర్ చూసేటట్లు; రెవిన్యూ సంగతులు జాయింట్ కలెక్టర్‌కి వదిలేటట్లు రాజీ పడ్డారట. రెండు పెద్ద తలకాయలు చెరో దారి పట్టడంతో జిల్లా అధికారులూ రెండుగా చీలి పోయారు. దూరం నుండి చూసేవారికి రంజుగా వున్నాయి ఈ పరిణామాలు.

నాగభూషణమ్మ రొట్టె సిఐటి నేతిలో పడింది!

జిప ఛైర్మన్ డాక్టర్ నాగభూషణమ్మ గారి పని మూడు బదలీలు, ఆరు కరెన్సీ కట్టలుగా వుంది. డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తే చిల్లర డబ్బులు పోగు చేసుకోవాలి; పైగా వంటికి శ్రమ; టీచర్ల బదలీల ఉత్తర్వుపై ఒక సంతకం బరికి పారేస్తే చాలు – కట్టలు కట్టలుగా కరెన్సీ నోట్లు వచ్చి వళ్లో వాలుతున్నాయి. అందులోనూ కొత్త సిఐటి రిటైర్ మెంట్‌కు దగ్గర పడినవాడట. అందినంత జవురుకోవ డానికి ఆయనా ఆతృత పడుతుండడంతో నాగభూషణమ్మ రొట్టె విరిగి నేతిలో పడ్డట్లయ్యింది. పాత సిఐటి పెడసరపు కట్టె; రెపరెపలాడే నోట్లను పెట్టె నిండా కూరుకున్న తర్వాత – లాక్, బదలీలు వప్పుకోనని చెప్ప హఠం పట్టి, నష్టపరిచాడు. కొత్తాయనతో ఆ పేచీలేవీ లేవు. అందులోనూ గత బదలీలలో పబ్లిక్‌గా వేలం పెట్టి విక్రయం జరిపిన సంగతి సాక్షాత్తు సిఎంకు తెలిసినా ఏ చర్యా లేకపోవడంతో ఈసారి మరీ బరితెగిం చేశారు. ఇంట్లో చిల్లరంగడి పెట్టినట్లే వుంది పరిస్థితి.

కొత్త ప్రయోగం ఈ ప్రత్యేక సంచిక

ఇప్పుడు మీ చేతిలో వున్నది – జమీన్‌రైతు ప్రత్యేక సంచిక. జిల్లాలో చదవడం, వ్రాయడం తెలిసిన ప్రతివారికి పత్రికను చేరువ చేయాలనే బృహత్ లక్ష్యంతో 8 నెలల క్రితం ప్రారంభించిన కొత్త ప్రయోగపు అక్షర రూపం ఇది. జమీన్‌రైతు వార పత్రికకు అదనంగా, ప్రతి నెలా 1 తేది ఈ ప్రత్యేక సంచికలు వెలువ రిస్తున్నాము. ప్రస్తుతానికి నెల్లూరు, కోవూరు టౌన్‌లలో ఎసిఎస్ కేబుల్ టివి కనెక్షన్ కల్గిన వారందరికీ సరఫరా చేయడం జరుగు తూంది. టౌన్ వెలుపల వుండే జమీన్‌రైతు పాఠకులకూ అందజేయ బడుతూంది. దాదాపు రెండు లక్షల మంది పాఠకులు ఇప్పుడీ సంచిక చదువు తున్నారు. త్వరలోనే దీన్ని 5 లక్షలకు తీసుక వెళ్లాలన్నది మా ఆకాంక్ష.

దేశం మొత్తం మీద ఒక స్థానిక పత్రిక ఇందరు పాఠకులను సంపాదించు కోవడం ఇదే ప్రథమం. ఇదొక కొత్త చరిత్ర అనే చెప్పాలి.

నెల్లూరు, కోవూరు టౌన్‌లలో ఈ ప్రత్యేక సంచిక చేరనివారు పూర్తి చిరునామాతో ఒక కార్డు వ్రాస్తే పై నెల నుంచి అందేటట్లు చూడగలం.

నెల్లూరు టౌన్ స్కూలుకైతే పాతిక; హెచ్ఆర్ఎ ప్లేస్‌కు ఇరవై వేలు; మండల కేంద్రాలైతే పదివేలు – రేట్లు. అయ్యవార్లు క్యూకట్టి మరీ ధర్మనమ్మకు దక్షిణ సమర్పిస్తున్నారు. ఆ డిమాండు చూసి, జిఓ రూల్సును అతిక్రమించి కూడా బదలీలకు పేపర్లు తెరిచే చెస్తున్నారట.

సర్వోదయ కాలేజి ఎండోమెంట్స్ పరం

పిట్టపోరు, పిట్టపోరు పిల్లి తీర్చినట్లు – నెల్లూరు సర్వోదయ కాలేజిని తమ స్వాధీనం చేసుకున్నది ప్రభుత్వం. ఒక హైకోర్టు తీర్పు ఆసరాతో, ఎండోమెంట్ శాఖకు అప్ప చెప్పారు – నిర్వహణ బాధ్యత!

ఈ శాస్తి జరగాల్సిందే – నెల్లూరు వైశ్యులకు! వైశ్యుల దాతృత్వానికి, ధర్మబుద్ధికి నిదర్శనంగా ప్రారంభమైన కాలేజి ఇది. కొన్ని వందల మంది వైశ్యులు ఉదారంగా విరాళాలిచ్చారు. కాని ఆ సేవాభావం పట్టుమని పదేళ్లు నిలవలేదు. పెత్తనం కోసం కీచులాడుకొని, అందినంత అరగించి, వీధుల్లో చేరి జట్లు జట్లు పట్టుకొని కాలేజిని భ్రష్టు పట్టించారు.

SURYA AGENCIES
Opp. State Bank of India,
Barracks, Achari Street
Nellore - 524 001
Ph: 329183
Authorised Dealrers of:
FACIT -- Typewriters;
LATHAM & FINESSE-- Duplicators & Calculators;
METHODEX -- Filing Cabinets, Kardex Cabinest

నిశ్శబ్ద విప్లవం గిర్నాగ్ బెనిఫిట్ ఫండ్ లిమిటెడ్ Ph : 327978 15/361 సిరి నివాస్ (అనెక్స్), బృందావనం, నెల్లూరు - 524 001. ఆంధ్రప్రదేశ్

☎ 326496
శిల్పా
రెసిడెన్షియల్ & డే స్కూల్
ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ
శ్రీ రాజరాజేశ్వరిగుడి ఎదుట, దర్గామిట్ట, నెల్లూరు.

ఇంగ్లీషు మీడియం స్కూల్ : PLAY Class to 10th Class
తెలుగు మీడియం స్కూల్ : 6th Class to 10th Class

స్కూలు విద్యతో పాటు అనేక పోటీ పరీక్షలకు శిక్షణనిస్తు అద్భుత ఫలితాలు సాధించుచున్న ఏకైక సంస్థ

మా స్కూలు ప్రత్యేకతలు
1. ప్రతి క్లాసులో 25 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం.
2 అనుభవజ్ఞులైన P.G.T., T.G.T. & పండిట్స్ అర్హతలుగల అధ్యాపకులచే విద్యా బోధన.
3 K.G. క్లాసుల విద్యార్థులకు మాంటిస్సోరి పద్ధతిలో శిక్షణ.
4 4,5 తరగతుల విద్యార్థులకు కోరుకొండ & నవోదయ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.
5 6,7 తరగతుల విద్యార్థులకు దక్షిణ భారత హిందీ ప్రచార సభ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.
6 8 వ తరగతి విద్యార్థులకు కోరుకొండ ప్రవేశ పరీక్ష కు ప్రత్యేక శిక్షణ.
7 9,10 తరగతుల విద్యార్థులకు A.P.R.J.C. & పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.
8 రెసిడెన్షియల్ విద్యార్థులకు మా స్వయం పర్యవేక్షణలో చక్కని హాస్టలు వసతి.
9 డే స్కాలర్స్‌కు బస్సు / వ్యాను సౌకర్యము.

A.P.R.J.C. పాలిటెక్నిక్, కోరుకొండ & నవోదయ ప్రవేశ పరీక్షలకు శిల్పా లో శిక్షణ పొంది 1st ర్యాంకులు సాధించిన విద్యార్థులలో కొందరు ప్రముఖ దినపత్రికల విలేకరుల సమావేశంలో వ్యక్తపరచిన అభిప్రాయాలు.


ఉదయం
కార్డియాలజిస్టు నవుతా


ఆంధ్రజ్యోతి
ఎలక్ట్రానిక్ చేస్తా


ఈనాడు

1. A.P.R.J.C. లో సీటు సాధించండి, ఇంటర్మీడియట్ & EAMCET ఉచిత శిక్షణ పొంది 50 వేలు ఆదాచేయండి.
2. పాలిటెక్నిక్ సీటు సాధించండి ECET ద్వారా B.Tech. సీటు సాధించి సులభంగా ఇంజనీరుకండి.
3. కోరుకొండ / నవోదయ సీటు సాధించండి 6th CLASS నుండి ఇంటర్మీడియట్ వరకు క్రమశిక్షణతో కూడిన ఉచిత శిక్షణ పొంది 2 లక్షలు ఆదాచేయండి.

క్లాసులు ప్రారంభం
కోరుకొండ,నవోదయ : 6-6-97
స్కూలు పునః ప్రారంభం : 6-6-97

అడ్మిషన్లు జరుగుచున్నవి వివరములకు :
డైరెక్టర్ : S. బ్రహ్మనాయుడు
కరస్పాండెంట్ : Smt. S. సుదర్శన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్
కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి కార్యాలయం,
ఆం.ప్ర. హైదరాబాద్.

R.C.No.605/B244/97 తేది : 24.4.1997

ప్రకటన

రాష్ట్రంలోని గుర్తింపులేని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా వారు 1997-98 విద్యా సంవత్సరం నుండి ఈ డిపార్ట్‌మెంట్ నుండి అనుమతి లేదా గుర్తింపును పొందవలెను లేదా తక్షణం పాఠ విద్యా సంస్థలను మూసి వేయవలెను. లేనిచో ఎ.పి. ఎడ్యుకేషన్ యాక్ట్ 1/1982 యొక్క 22(3)వ విభాగపు నిబంధనల మేరకు వారిమీద పీనల్ యాక్షన్ తీసుకోబడుతుంది.

తదుపరి, ప్రజల్ని కూడా ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా అట్టి పాఠశాలల్ని మూసివేయించటానికి ఆయా యాజమాన్యాలపై డిపార్ట్‌మెంట్ చర్య తీసుకుంటున్నందున మరియు డిపార్ట్‌మెంట్ యొక్క గుర్తింపు లేకుండా నడపడం విద్యాసంస్థల్ని నడపటానికి వారు అనుమతించబడకపోతున్నందున 1997-98 విద్యా సంవత్సరం నుండి గుర్తింపులేని పాఠశాలల్లో తల్లిదండ్రులు వారి పిల్లల్ని చేర్చరాదు.

సం/- (డా.పి.సుబ్రమణ్యం)
కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్,
ఆం.ప్ర. హైదరాబాద్.

DIPR-224/CL/Advt1/C2/97-98, DL14/5/97.

నెల్లూరు జిల్లా విద్యార్థినీ, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల శ్రేయస్సు దృష్ట్యా ఇందువెంట కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఆం.ప్ర. హైద్రాబాద్ వారి ప్రకటనను యధాతథంగా ప్రకటిస్తూ, నెల్లూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంగ్లీషు మీడియం పాఠశాలల వివరాలను ప్రకటించుచున్నాము.

భారతీయ విద్యా వికాస్ (E.M.) స్కూల్ నెల్లూరు.	బాలవిహార్ (E.M.) స్కూల్ CAM కాంపౌండ్, పత్తేఖానేపేట, నెల్లూరు.	బిషప్ శౌరి (E.M.) స్కూల్ రంగనాయకుల పేట, నెల్లూరు. ఫోన్ : 331298.	DAFFODILS (E.M.) SCHOOL 8th Cross Road, Postal Colony, Nellore. Ph : 324570.	Dr. C.V. రామన్ (E.M.) హైస్కూల్ సరస్వతినగర్, దర్గామిట్ట, నెల్లూరు.
Dr.SRK (E.M.) హైస్కూల్ దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్ : 325119	ఎవరెస్ట్ (E.M.) స్కూల్ ముంగమూరువారి వీధి, నెల్లూరు. ఫోన్ : 326630	గీత (E.M.) స్కూల్ సవరాలరీధి, చిన్నబజార్, నెల్లూరు.	జీనియస్ (E.M.) స్కూల్ డైకస్ రోడ్, నెల్లూరు.	ఇన్‌ఫాంట్ జీసస్ (E.M.) హైస్కూల్ జీసస్ నగర్, నెల్లూరు.
జ్యోతి (E.M.) స్కూల్ ఆచారివీధి, నెల్లూరు.	K.S. వాస్ (E.M.) స్కూల్ నెల్లూరు.	కిరణ్ (E.M.) స్కూల్ సంజయీగాంధీనగర్, నెల్లూరు.	లిల్లీ లిటిల్ ఫ్లవర్ (E.M. & T.M.) హైస్కూల్ వేదాయపాళెం, నెల్లూరు. ఫోన్ : 328334	లిటిల్ ఫ్లవర్ (E.M.) హైస్కూల్ బాలాజీనగర్, 6వ పోలీస్‌స్టేషన్ దగ్గర, (B.O.) నెల్లూరు. ఫోన్ : 32901I
ది లిటిల్ స్టార్ (E.M.) హైస్కూల్ లక్ష్మీపురం, నెల్లూరు-2	లత (E.M.) స్కూల్ కృష్ణమందిరం వీధి, కామాటివీధి, నెల్లూరు.	లిటిల్ రోస్ (E.M.) స్కూల్ వెంకటేశ్వరపురం, నెల్లూరు.	లిటిల్ పంజల్స్ (E.M.) హైస్కూల్ మూలాపేట, నెల్లూరు. ఫోన్ : 322036	మాడరన్ (E.M.) హైస్కూల్ సరస్వతి నగర్, నెల్లూరు. ఫోన్ : 327788
మైథిలి (E.M.) హైస్కూల్ నిప్పో ఎదురుగా, నెల్లూరు. ఫోన్ : 328210	మినర్వా (E.M.) హైస్కూల్ నెల్లూరు.	నేతాజీ పైలట్ (E.M.) హైస్కూల్ రామ్మూర్తినగర్, విజయమహల్ ఎదురుగా, నెల్లూరు.	న్యూటన్ (E.M.) హైస్కూల్ రాజేంద్రనగర్, కుక్కలగుంట, నెల్లూరు.	నలంద (E.M.) స్కూల్ కాపువీధి, నెల్లూరు.
నెల్లూరు (E.M.) స్కూల్ మురళీకృష్ణ స్కూల్ ఆఫ్ నర్సింగ్ దగ్గర, పొదలకూరు రోడ్డు, నెల్లూరు.	నూర్ (E.M.) స్కూల్ నెల్లూరు.	ప్రియాంక (E.M.) స్కూల్ బుజబుజనెల్లూరు, నెల్లూరు.	ప్రగతి (E.M.) స్కూల్ కొత్తూరు గ్రామం, నెల్లూరు.	రోసరి (E.M.) స్కూల్ సుబేదారుపేట, నెల్లూరు.
నోబుల్ అకాడమీ ఆఫ్ (E.M.) స్కూల్ అంజనేయస్వామి గుడి ప్రక్కన, సంతపేట, నెల్లూరు.	స్టార్‌స్టర్ (E.M.) స్కూల్ బాలాజీనగర్, నెల్లూరు.	శిల్పా (E.M.) స్కూల్ శ్రీరాజరాజేశ్వరి గుడి ఎదురు, దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్ : 326496	సాయిరాం (E.M.) హైస్కూల్ బారకాసు, నెల్లూరు.	శ్రీ కృష్ణదేవరాయ (E.M.) హైస్కూల్ B.V. నగర్, నెల్లూరు.
శ్రీ సాయి విద్యానికేతన్ (E.M.) స్కూల్ రామలింగాపురం, నెల్లూరు. ఫోన్ : 320234	శ్రీ గీతాంజలి (E.M.) స్కూల్ లక్ష్మీనగర్, బాలాజీనగర్ Extn. నెల్లూరు-2.	శ్రీ వివేకానంద (E.M.) స్కూల్ నజీర్ గార్డెన్స్, నెల్లూరు.	శ్రీ విద్యాభారతి (E.M.) స్కూల్ రామిరెడ్డి బిల్డింగ్, మూలాపేట, నెల్లూరు.	శ్రీ రామకృష్ణ విద్యానికేతన్ (E.M.) స్కూల్ మైపాడు గేటు, నెల్లూరు.
శ్రీ వెంకటాద్రి (E.M.) స్కూల్ నెల్లూరు.	సిద్ధార్థ (E.M.) స్కూల్ పప్పులవీధి, వాకర్ బాంక్ దగ్గర, నెల్లూరు.	శ్రీ వివేకానంద (E.M.) స్కూల్ A.C.నగర్, నెల్లూరు. ఫోన్ : 327242 (P.P.)	స్వామిదాస్ (E.M.) హైస్కూల్ బాలాజీనగర్, నెల్లూరు.	శాంతినికేతన్ (E.M. & T.M.) హైస్కూల్ మిలిటరీ కాలనీ, నెల్లూరు. ఫోన్ : 27373
శరత్ (E.M.) స్కూల్ నారాయణరావుపేట, సంతపేట, నెల్లూరు.	St. జాన్సన్ (E.M.) స్కూల్ నెల్లూరు.	St. మేరీస్ (E.M.) స్కూల్ హారనాథపురం, నెల్లూరు.	శ్రీ సర్వోదయ (E.M.) స్కూల్ బారకాసు, నెల్లూరు. ఫోన్ : 328632	శ్రీ లక్ష్మి (E.M.) స్కూల్ సంతపేట, నెల్లూరు.
St. పాల్స్ (E.M.) స్కూల్ పొదలకూరు రోడ్, నెల్లూరు.	సంఘమిత్ర (E.M.&T.M.) హైస్కూల్ B.V. నగర్ నెల్లూరు. ఫోన్ : 324520	శ్రీ శారద (E.M. & T.M.) హైస్కూల్ స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. ఫోన్ : 32616	సరిత (E.M.) హైస్కూల్ కోటమిట్ట, నెల్లూరు.	St. పీటర్స్ (E.M.) హైస్కూల్ నెల్లూరు.
శ్రీ బాలాజీ విద్యాలయం (E.M.) హైస్కూల్ బాలాజీనగర్, 11th Cross Road, నెల్లూరు. ఫోన్ : 327593	సెక్రెడ్‌హార్ట్ (E.M.) స్కూల్ H.B. కాలనీ, కల్లూరుపల్లి.	విద్యానికేతన్ (E.M.) హైస్కూల్ Z.P. కాలనీ, నెల్లూరు-4.	వేదవ్యాస (E.M.) స్కూల్ అరవిందనగర్, R.T.C. దగ్గర, నెల్లూరు. ఫోన్ : 328760	విజ్ఞాన్ (E.M.) స్కూల్ రామలింగాపురం, నెల్లూరు.
శరత్ (E.M.) స్కూల్ నెల్లూరు.	వెలంగిణి (E.M.) హైస్కూల్ మూలాపేట, నెల్లూరు.	St. Thomas (E.M.) School రేబాల, ఫోన్ : 73535	CAM (E.M.) హైస్కూల్ గూడూరు.	St. మేరీస్ (E.M.) స్కూల్ గూడూరు.
విశ్వభారతి (E.M.) హైస్కూల్ బిట్రగుంట, గూడూరు. ఫోన్ : 61052	St. మేరీస్ (E.M.) స్కూల్ నాయుడుపేట.	విశ్వభారతి (E.M.) స్కూల్ శ్రీహరికోట రోడ్డు, నాయుడుపేట.	టినిటాట్స్ (E.M.) స్కూల్ సూళ్ళూరుపేట.	St. ఫాన్సీస్ (E.M.) హైస్కూల్ వెంకటగిరి.
గౌతమి విద్యానికేతన్ (E.M.) స్కూల్ వెంకటగిరి. ఫోన్ : 67440	St. Michels (E.M.) School Podalakuru.	శ్రీ వాణి (E.M.) స్కూల్ శ్రీనివాసపురం, పొదలకూరు.	గుడ్‌షెప్పర్డ్ (E.M.) స్కూల్ రాపూరు.	సింహపురి (E.M.) స్కూల్ రాపూరు.
St. Anns (E.M.) High School Kavali.	సలంద (E.M.) హైస్కూల్ కావలి. ఫోన్ : 41044	శారద (E.M.) స్కూల్ (Old Town) కావలి. ఫోన్ : 41421	రావూస్ మోడల్ (E.M.) స్కూల్ కావలి.	SRM శారద (E.M.) స్కూల్ అల్లీపురం.
సుమేధ (E.M.) స్కూల్ కోవూరు.	St. పాల్స్ (E.M.) స్కూల్ కోవూరు.	మదర్ థెరిస్సా (E.M.) స్కూల్ కోవూరు.	లిటిల్ పంజల్స్ (E.M.) స్కూల్ సైక్లోడర్స్ రోడ్, కోవూరు.	విద్యావిహార్ (E.M.) స్కూల్ కోవూరు.

నెల్లూరు యువతి 'తానా' అవార్డు



తెలుగు నవలల రచనలో అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ఐదేపల ఒక పోటీ జరిపింది. అందులో ప్రథమ బహుమతి నెల్లూరుకు చెందిన శ్రీమతి చంద్రలత గెల్చుకొన్నారు. ఈ అవార్డు క్రింద లక్ష ఇరవై వేల రూపాయల పగదు ఇచ్చి; రచయిత్రివి లాస్ ఏంజల్స్‌కు పిల్చుకెళ్లి సన్మానిస్తారు.

శ్రీమతి చంద్రలత స్వగ్రామం – మహబూబ్ నగర్ జిల్లా 'శ్రీనగర్', ఎంఎ, ఎంఫిల్ చదివారు. ఆమె – డాక్టర్ శ్రీధర్ సతీమణి.

ఈ నవల వ్రాయడానికి శ్రీమతి చంద్రలత తన స్వగ్రామం నుంచి హంపి వరకు గల మెట్ట ప్రాంతాలు పర్యటించి, రైతుల బాధలు చూసి, గాథలు విని; ఆ అనుభవాల సారానికి అక్షర రూపం కల్పించారు. ఆమె కష్టానికి మంచి ఫలితం సిద్ధించింది. కంగ్రాచ్యులేషన్స్.

రొయ్యల పరిశ్రమ గ్రహణం వీడలేదు

రొయ్యల పరిశ్రమకు పట్టిన వైరస్ పీడ ఇంకా తొలగలేదు. ఇంతమందు వేసవిలోనూ వైరస్ బారి నుంచి తట్టుకోలేక రొయ్యలు టపటప చస్తున్నాయి. గతానుభవం ప్రకారం వేసవిలో వైరస్ సమస్య వుండకూడదు; కాని అందుకు విరుద్ధంగా జరుగుతూంది. రైతులు దిపీలా తిస్తున్నారు.

రొయ్యల సిరితో నెల్లూరు జిల్లా గ్రామాలు కళకళ లాడతాయని ఆశించాము; కాని ఇప్పుడక్కడ ప్రేత కళ తాండవిస్తూంది. ఏ జన్మలో ఏ పాపం చేసిందో నెల్లూరు – ఒక్క మంచి జరగడం లేదు.

కృష్ణపట్నం రేవు పనులు ప్రారంభం

కృష్ణపట్నం రేవు నిర్మాణం పనులు చురుకుగా మొదలౌతున్నాయి. డ్రెడ్జర్ వంటి యంత్రాలను తెప్పిస్తున్నారు. వీచ్చే ఏడాది ఈ సమయానికి స్టీమర్లు నేరుగా కంట్లిటిలోకి వచ్చి, సరకులు దించుతాయి.

సుందరయ్య విగ్రహం

కమ్యూనిస్టు మహానేత పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణ – కనకమహల్ సెంటర్‌లో శ్రీ హరికిషన్ సింగ్ సూర్జిత్ చేతుల మీదుగా జరిగింది. టౌన్‌లోని విగ్రహా లన్నిటిలోకి ఆకర్షణీయంగా అమరింది అది. దాన్ని చూస్తుంటే సుందరయ్య నడచి వస్తున్నట్లి వుంది.

సంజయ్‌దత్ గతజన్మలో దాసుడు!



హిందీ హీరో సంజయ్ దత్ నాడీజోష్యం చెప్పించు కునేందుకు తమిళనాడులోని ఒక గ్రామానికి వెళ్లాడట. ఆ గ్రామంలోని వారెవ్వరూ అతన్ని గుర్తుపట్ట లేదట. అంటే ఆ హిందీ హీరోని గురించి వారెవ్వరికీ ఏమి తెలియదన్న మాట. అతని హిందీ సినిమాలు ఆ గ్రామస్తులు చూచినట్లు లేదు. కాని నాడీజోష్యం చెప్పే వాళ్లు మాత్రం సంజయ్‌దత్‌ను చూడగానే, సంజయ్‌దత్ అనే పేరుగల వ్యక్తి తన ముప్పై నాలుగవ ఏట తన జాతకాన్ని చెప్పించ కోవటం కోసం ఆ గ్రామానికి వస్తాడని ఆ జ్యోతిష్యం గ్రంధంలో వ్రాసి వుందని చెప్పారట. అది విని సంజయ్ దత్ ఆశ్చర్య పోయాడట.

ఈ జ్యోతిష్య గ్రంథాలు ఎప్పుడో పురాతన కాలంలో వ్రాసినవట. వేలిముద్ర సహాయంతో గ్రంథాలు పరిశీలించి జాతకం చెప్తారట. సంజయ్‌దత్‌కు ఏం చెప్పారో తెలుసా? అతను గత జన్మలో రాజట. అతని రాణి, మంత్రి ప్రేమలో పడిందట. రాజా పీఠ పదిలించు కుపోందుకు అతన్ని పురికొల్పి రాజ్య విస్తరణ మిషతో ప్రక్కదేశాల మీదికి యుద్ధానికి పంపిందట రాణి, కాని రాజా యుద్ధంలో మరణించ కుండా విజయగర్వంతో తిరిగి వచ్చాడట. అప్పుడు రాణి, మంత్రితో ప్రేమ కలాపాలు జరుపుతూ తన చావును కోరిందని తెలుసుకున్న రాజా, వారిద్దరిని చంపించాడట. ఆ తర్వాత మనసు చెలించి శివభక్తుడై కటిక ఉపవాసాలు చేసి కృశించి మరణించాడట. గత జన్మలో వారిని చంపిన పాపానికి ఈ జన్మలో కోర్టు కేసులు, జైలు శిక్షలు, మానసిక అశాంతి అనుభవిస్తున్నాడట. కాని గతజన్మలో శివపూజలు చేసిన ఫలితంగా మంచి ఉన్నత కుటుంబలో జన్మించి సినిమా నటుడయ్యే అదృష్టం కలిగిందట. వాడి జోస్యం సంజయ్‌దత్‌కు బాగా నచ్చిందట!

రంభ ముక్కుకు సర్జరీ

ముక్కుకు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకొని శ్రీదేవి స్థాయికి ఎదిగిపోవాలని యువనటి రంభ తహతహ లాడుతుంది. మద్రాస్‌లో డాక్టర్ లక్ష్మణ్ అనే సర్జన్‌ను ఇందుకోసం ఎంపిక చేసుకొంది.

మాసఫలాలు

1.6.97 తేది నుండి 30.6.97 వరకు (పృషభంలో సూర్యుడు 15 తేది వరకు, తరువాత మిధునంలో; మేషంలో బుధుడు 5 తేది వరకు; తరువాత 20 తేది వరకు పృషభంలో, తరువాత మిధునంలో; మిధునంలో శుక్రుడు 23 తేది వరకు తరువాత కర్కాటకంలో; కుజుడు కన్యలో; మకరంలో గురువు 11 తేది నుండి వక్రగతి; సింహంలో కుజ 24 తేది వరకు కన్యలో రాహువు, తరువాత సింహంలో)

మేషం

(అశ్వని; భరణి; కృత్తిక 1 పాదం)

[redacted] చెడు ఫలితాలు మిశ్రమంగా జరుగుతాయి. ఆలోచనలు ఆచరణ లోకి వస్తాయి. వృత్తి వ్యాపారము లందు అభివృద్ధి కనబరు తుంది. ఆర్థిక స్థితి మెరుగు పరుతుంది. వ్యాపార పెట్టుబడి భాగస్వామ్యాలకు తగిన సమయం. వివాహ ప్రయత్నాలు అనుకూలించి నిర్ణయాలు జరుగవచ్చు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడాలి. 15 తేది పైన కుటుంబ చికాకులు తొలగుతాయి. ఆదాయంతో పాటు శ్రమ పడవలసి వుంటుంది.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు; రోహిణి; మృగశిర 1,2 పాదాలు)



మానసం ద్వితీయార్థం వరకు రుణ, వ్యవహారాలు, పిల్లలు, కోర్టు కేసుల పట్ల జాగ్రత్తగా మెలగాలి. వస్తు నష్టం రుణ నష్టం ఖర్చులు ఎక్కువ ఉంటుంది. రుణ ఆస్తి విషయాలలో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. వృత్తి వ్యాపార ఉద్యోగ జీవనం గలవారికి మానసం రెండవ సగం నుండి ఆదాయం ఆర్థిక స్థితి బాగుంటుంది. శుభకార్యాలలో పాల్గొనడం, సాహిత్య సామాజిక . కార్యాలలో పాల్గొనడం జరుగుతుంది.

మిథునం


(మృగశిర 3,4 పాదాలు; ఆర్ద్ర; పునర్వసు 1,2,3 పాదాలు)



వృత్తి వ్యాపార వ్యవసాయ రంగాల్లో వారికి ఆశించిన ఆదాయం లభించదు. పిల్లల విద్యా వివాహ ప్రయత్నాలు అనుకూలించ పచ్చును. వ్యవహారాలు కోర్టు కేసులు అనుకూలిస్తాయి. ఆరోగ్యము బాగుంటుంది. స్థిరాస్తుల కొనుగోలు జరుగ వచ్చును. ప్రధాన సమస్యలను కొద్ది రోజులు వాయిదా వేయటం మంచిది. ఉదర కోశ సంబంధిత రోగాల బాధ ఉంటుంది. స్పెక్యులేషన్ ఆదాయాన్నిస్తుంది. ఉద్యోగులకు అధికారులతో పేచీలు, శ్రమ ఉంటుంది. స్త్రీలకు కుటుంబ బాధ్యతలు, చికాకులు ఎక్కువగా ఉంటుంది. విద్యార్థులకు మంచి అభివృద్ధి ఉంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4పాదం; పుష్య; ఆశ్లేష)



మా[redacted] తొందరపాటు నిర్ణయాలు, అనవసర తగాదాలు, పోటీపడి ఖర్చు చేయడం జరుగు తుంది. జ్వరం అమీబియాసిస్ వంటి రుగ్మతలు స్వల్పంగా బాధిస్తాయి. కుటుంబ సౌఖ్యం, రావలసిన బాకీలు లభించడం, వృత్తి వ్యాపార వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి ఆదాయం బాగుంటుంది. మానం చివర పెట్టుబడులకు మంచిది గాదు. గౌరవ మర్యాదలు బాగుంటాయి. దూర ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగు తుంది. స్థలాలు ఇండ్ల కొనుగోలు నిర్మాణాలు జరుగ వచ్చును.

సింహం


(మఖ; పుబ్బ; ఉత్తర 1పాదం)



కార్య నిర్వహణలో పొరపాట్లు, పిల్లల వ్యవహారాలలో చిక్కులు కలిగించడం, లోటి ఉద్యోగుల ప్రవర్తన బాధ లుంటాయి. వృత్తి వ్యాపార రంగాలలో మంచి ఆదాయం వుంటుంది. దూర ప్రయాణాలు, ఆత్మబంధువుల ఆరోగ్య లోపం, వస్తు దొంగతనం, అంతరంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించ వలసి రావడం జరుగు తుంది. ఆస్తుల కొనుగోలు అమ్మకాలలో నష్టపోవడం అకుదార్లు విసరం జరుగు తుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. స్త్రీలు శ్రమపడటం, అధిక ఖర్చులు పెరతారు.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు; హస్త; చిత్త 1,2 పాదాలు)



[redacted] తగ్గించు కొవడం, అనుకొన్న పనులు అనుకూలంగా నెరవేరడం, కనబడుతుంది. కుటుంబ వ్యవహారాలు అభిప్రాయ భేదాలు తరచు కలుగుతాయి. వృత్తి వ్యాపారాలందు ఆదాయం బాగుంటుంది. ప్రతి విషయంలో ఆలోచనలు టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. మానంతంలో చిన్న గాయాలు దెబ్బలు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

తగుల వచ్చు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. ఋణాలివ్వడం, హామీలు శ్రేయస్కరము కాదు. ఉద్యోగులకు విసుగు, శ్రమ ఉంటుంది. ఆధ్యాత్మికత వుంటుంది.

తుల

(చిత్త 3,4 పాదాలు; స్వాతి; విశాఖ 1,2,3 పాదాలు)



ఈ రాశివారికి ఆదాయం బాగుంటుంది. వ్యాపార పెట్టుబడులకు తొందర పడవద్దు. మొహమాటానికి పోయి చిక్కులు తెచ్చుకొంటారు. వాహనాలు కొనడం, ఇతర వస్తువులు కొనడం జరుగు తుంది. వ్యవహారాలు అనుకూలించడానికి అధికారులను ఆశ్రయిస్తారు. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. పిల్లల విద్యా ఉద్యోగ ప్రయత్నాలకు తగిన సమయం. తండ్రి వర్గ బంధువుల ఆరోగ్యం. జాతకులకు ఆరోగ్య లోపం పొటుంది. స్థాన మార్పులు, శ్రమ ఉద్యోగులకు ఎక్కువగా ఉంటుంది.

వృశ్చికం

(విశాఖ 4పాదం; అనూరాధ; జ్యేష్ఠ)



[redacted] అటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల మధ్య భేదాభిప్రాయాలు, సరైన నిర్ణయాలు తీసుకొనలేక పోవుట, పొరపాట్లు చేయడం జరుగుతుంది. దూర ప్రయాణాలు, పిల్లలకు చెందిన పనులందు నిరుత్సాహం కలుగును. పెద్దగా ఆరోగ్య దోషాలు లేవు. వృత్తి వ్యాపారము లందు పోటీ, శ్రమ ఉండినను ఆదాయ లోపముండదు. ఆస్తి సంబంధిత పేచీలు రాకుండా జాగ్రత్త పడాలి. స్పెక్యులేషన్ మంచిది కాదు.

ధనుస్సు

(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1పాదము)



[redacted] దొంగ తనం జరుగ వచ్చును. ప్రయాణ శ్రమ, ఖర్చులు అనవసరంగా పెట్టడం, బంధువులతో అభిప్రాయ భేదాలు మానం ద్వితీయ భాగంలో ఎక్కువగా ఉంటాయి. మొదటి సగభాగం బాగుంటుంది. వృత్తి వ్యాపార ఉద్యోగ జీవనం గలవారికి ఆదాయవృద్ధి, ఇతరులకు సహాయ పడటం జరుగుతుంది.


మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు; శ్రవణ; ధనిష్ఠ 1,2 పాదాలు)

స్థిరాస్తుల వల్ల రాబడులు తగ్గుతాయి. కుటుంబ వ్యవహారాలు విభేదాలు పొడ చూపుతాయి. ఈ రాశివారికి 26 తేది వరకు వ్యాపార రంగం వృత్తి జీవనాలందు ఆదాయం బాగుండి, తదుపరి తగ్గుతుంది. ఫలితమివ్వని ప్రయాణాలు, అధిక ఖర్చులు ఇబ్బంది పెట్టగలవు. శారీరక మానసిక శాంతి తక్కువగా ఉంటుంది. స్వంత నిర్ణయాలు మంచిది, ఇతరుల సలహాలు పట్టు. కొత్త వ్యక్తుల పరిచయాలు, అధికారుల ఆదరణ, ఓపిక బాగుంటుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు; శతభిష; పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)



[redacted] ద్వితీయార్థంలోనే మంచి ఫలితాలు జరుగును. ఆరోగ్యం లోపం లేదు. వ్యాపార వృత్తులందు మంచి ఆదాయం అభివృద్ధి ప్రయత్నా లుంటాయి. బంధువుల తాకిడి ఎక్కువ. ముఖ్యమైన ఋణాలివ్వవలసి వస్తుంది. అధికారులతో జరుగ పలుపు పనులు అలస్యమైనా అనుకూలంగా జరుగుతాయి. కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు, అధికారుల బదిలీపు లుంటాయి. శుభకార్యాలలో పాల్గొనడం, గౌరవ మర్యాదలు బాగుంటం జరుగు తుంది. కొత్త పెట్టుబడులకు మంచి సమయం కాదు.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం; ఉత్తరాభాద్ర; రేవతి)



కార్యాల[redacted]లందు జాగ్రత్త లేక యిబ్బంది పడడం, ఎక్కువ ఖర్చులు చేయడం, బంధువుల రాకపోక లుండును. వృత్తి వ్యాపార వ్యవసాయ జీవనం గలవారికి సంతృప్తి కరమైన ఆదాయం వుండును. అపుడప్పుడు ఉదరకోశ రుగ్మత లుంటాయి. కుటుంబ వ్యవహారాలలో చికాకులు ధన నష్టముంటుంది వ్యాపారవృద్ధి ప్రయత్నాలకు అనుకూల సమయం, ఆభరణాలు, స్థిరాస్తుల్ల లావాదేవీలు బాగుండును. బంధువుల ఆరోగ్య వార్తలు, శుభకార్యాలందు పాల్గొనట, పిల్లల విద్యా వివాహ ప్రయత్నాలలో అనుకూలత వుండును.

సామెత తికమక-3 సమాధానాలు

సామెత:

ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు

సరైన సమాధానాలు వ్రాసినవారు: సి. దేవేంద్రకుమార్, పి. గిరిజ, కె. స్వరూప, ఎ. హరిప్రియ. విజేత: కె. స్వరూప, ఫత్తేఖాన్‌పేట, నెల్లూరు - 3

విజేతలు బహుమతిని జమీన్‌రైతు కార్యాలయానికి వచ్చి తీసుకోగలరు.

ఇవి మచ్చుకు మాత్రమే; టపిక వుంది వెతికితే ప్రతి స్టేషన్‌లోనూ ఇటువంటి అక్కృత్యాలు కోకొల్లలు; అవి అక్కడ నిత్యకృత్యాలు.

ఎస్పి గారూ – మీ క్రింది వుద్యోగులు ఇంత బరితెగించి ప్రవర్తిస్తుంటే; పచ్చిగా దోపిడీ చేస్తుంటే, నిస్సిగ్గుగా రాజకీయ వాదుల తాళానికి తందాన అంటుంటే ఇంక ఈ పోలీస్ స్టేషన్లెందుకు? వాటిపై మీ అజమాయిషి ఎందుకు? వాటిని ఆ నాయకులకు, వారి గూండాలకు అప్పచెప్పి రెస్ట్ తీసుకొంటే పోలేదా? ఇటువంటి ఎస్‌ఐల మీద చర్య తీసుకొనే సాహసం రావాలంటే ఏ బలవర్ధక, టానిక్ తాగాలో చెప్పండి, చందా లేసుకొని కొనిస్తాం.

కనుక్కోండిచూద్దాం - 6 సమాధానాలు

దర్శకుడు: ఎస్వి కృష్ణారెడ్డి

తారలు: కళ్యాణ్, సరోజాదేవి, టాబు, సంఘవి.

సరియైన సమాధానాలు వ్రాసినవారు: వి. రమేష్, డి. గాయత్రి, కె. ప్రత్యూష & ప్రవీణ్, ఎం. కిరణ్మయి, టి.సి. కృష్ణయ్య. విజేత: కె. ప్రత్యూష & ప్రవీణ్, బాలాజీనగర్, నెల్లూరు-2.

సణుగుడు

15 పేజీ కొరవ

జరిగి వుంటే అతడి ప్రాణం లాకప్‌లో కలిసిపోయి వుండేది. అతడు చేసిన నేరం – ఒక తెలుగు రౌడీ విధుల్లో కత్తితో విరంగాలాడు తుంటే అడ్డు చెప్పడమట. పచ్చ చొక్కా తొడుక్కున్నవాడు సరదాకి కత్తితో పొడిస్తే మాత్రం చచ్చి వూరుకోవాలి తప్ప, అడ్డం పోతావా బద్మాష్ అని ఆగ్రహించి స్టేషన్‌లో తెచ్చి పడేశారట. విడిపించమని ఒక కాంగ్రెస్ నాయకుడు ఫోన్ చేశాడని ఎస్‌ఐకి చాలా కోపం వచ్చిందట; అంతే, అతడ్ని గాలి దూరని చీకటి గదిలో పారేసి, కుంగ తన్నారు. స్పృహ తప్పి పడిపోయే సరికి భయపడి ఆస్పత్రికి తరలించారు.

– కంటి తుడుపుకు కూడా ఆమె నుంచి కాగితం తీసుకోవడం లేదట. ఎస్పీని కలిసి గోడు విన్నిస్తే ఆయన ఆమె అర్జీపై ఆర్డర్ వేశాడు – కేసు రిజిస్టర్ చేయమని. కాని ఆ ఎస్‌ఐ ఆ ఆర్డరను పిచ్చివాడి వ్రాత క్రింద జమకట్టి చించి పారేసినట్లున్నాడు. ఈ స్టేషన్‌లో ఇటువంటి సర్వ సాధారణమై పోయా యంటున్నారు. అది సాధారణం కాకుంటే ఎస్‌ఐ కుబేరుడు కావడం ఎట్లా సాధ్యం చెప్పండి!

ఆరవ టౌన్ నుంచి మొన్నొక అర్ధరాత్రి ఒక వ్యక్తిని హడావుడిగా ఆస్పత్రికి తరలించారు. కొద్ది ఆలస్యం

కనుక్కోండిచూద్దాం - 7

గి	ఖు	మ	తా	గి	ధ
గై	తాం	అ	మ	తా	రా
ఢా	అం	జ	ల	క్ష	ను
ఫ	యా	ధం	లి	ష్ణ	అ
ఖు	ధి	దే	వి	త	త

ఈ ఫజిల్‌లో నలుగురు తారలు, ఒక దర్శకుడు ఉన్నారు. కనుక్కొని ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి. రూ.50 లు బహుమతి పొందండి!

కనుక్కోండిచూద్దాం – జమీన్‌రైతు, నెల్లూరు - 4

వరుడు కావలెను

28 సం.ల బి.కాం. శ్రీవత్సవ 5'2" వైదిక తెలంగాణ్య శాఖకు చెందిన అందమైన వధువుకు ప్రభుత్వ/ స్థిరమైన ఉద్యోగము గల బ్రాహ్మణ వరుడు కావలెను. వధువు అన్న 31 సం.ల బి.కాం., లిమిటెడ్ కంపెనీ ఉద్యోగికి. ఉద్యోగిని/గ్రాడ్యుయేట్ వధువు కావలెను. కాళ పట్టింపు లేదు.

S.V.S. Marriage Links
19th Cross, Balaji Nagar, Nellore-2

మ్యారేజ్ సీజన్ సందర్భముగా
లేటెస్ట్ డిజైన్లలో షర్టింగులు, సూటింగులు, సఫారీస్, సూట మెటీరియల్స్ కు జెంట్స్ రెడీమేడ్స్‌కు విచ్చేయండి
అన్ని స్కూళ్ళ యూనిఫారము వస్త్రములు లభించును
AUTHORISED DEALERS Raymond's VIMAL Citizen SHIRTS & TROUSERS
గిమార్ జంక్షన్
కాపువీధి
నెల్లూరు - 1.

రెండు లక్షల మంది పాఠకులు చదివే ఏకైక పత్రిక

జమీన్‌రైతు ప్రత్యేక సంచిక

మరే దిన లేదా వారపత్రికకూ ఇంత సర్క్యులేషన్ లేదు, రాదు కూడా!

మీ వ్యాపార ప్రచారానికి అత్యంత సులువైన, సరసమైన మార్గమిది.

విరివిగా ప్రకటన లివ్వండి; మీ వ్యాపారం పెంచుకోండి.

వివరాలకు

ఎసిఎన్, Ph: 331762, 327097 — జమీన్‌రైతు, Ph: 327354

లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తించబడినది

అన్నపూర్ణ అపార్ట్‌మెంట్స్‌వద్ద, బాలాజీనగర్, నెల్లూరు -2. ■■■■■■■■■■■■■■ బ్రాంచి: 6వ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, బాలాజీనగర్, నెల్లూరు -2

ప్లే క్లాసు నుండి X క్లాసు వరకు (E.M.)
1వ తరగతి నుండి 6వ క్లాసు వరకు (T.M.)

WANTED STAFF FOR ALL SUBJECTS

10వ తరగతి ఫలితాలు

94 – 95	100%
95 – 96	100%
96 – 97	100%

అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు

కరస్పాండెంట్: శ్రీమతి ఆర్. సావిత్రి

గెల్చుకోండి బంగారం...
ఎసిఎన్ గోల్డ్‌కూపన్ ద్వారా...

ఈ క్రింద కూపన్‌పై మీ అడ్రసు క్లియర్‌గా వ్రాసి ఈ కూపను పోస్టు బాక్స్ నెం.53, నెల్లూరు-1కి పోస్టు చేయండి లేదా క్రింద పేర్కొన్న ప్రదేశాలలోని గోల్డ్‌బాక్స్‌లలో వేయండి.

బహుమతి:-
10 గ్రాముల బంగారు గొలుసు

నెల నెలా, ప్రతినెలా ఈ పసిడి బహుమతి వుంటుంది.

DROP THIS COUPON IN ACN GOLD BOX

NAME:

ADDRESS:

Phone:

Signature

ఈ కూపను నెల్లూరు, కోవూరు పట్టణాలలోని కేబుల్ కనెక్షన్లు వున్న వారికి మాత్రమే 30.6.97 లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయవలెను.

A Golden Finale to the Gorgeous Parade

స్త్రీల అందాన్ని పెంచే ఆభరణాలు, ముక్కుకు ముక్కెర, చెవులకు జూకాలు, కాళ్ళకు పట్టీలు, మెడలో చంద్రహారాలు, నడుముకు వడ్డాణం, చేతులకు స్వర్ణపు గాజులు వంటి విభిన్న ఆభరణాల తయారీలో స్త్రీల మనసులు చూరగొన్న ప్రఖ్యాత షోరూం



Shankarlal Jain Manilal Jain Narendra Jain

జైన్ సిల్వర్ పాలెస్

(గోల్డ్, డైమండ్ & జ్యూయలర్స్)

మండపాల వీధి, జైన్ దేవాలయం ప్రక్కన, నెల్లూరు, Ph: 31372, Fax: 31572

గోల్డ్ కూపన్ గెల్చుకొన్న చందాదారుడి నుంచి కనెక్షన్ ఫీజు వసూలు చేసిన కలెక్షన్ సిబ్బందికి రూ.1,116ల ప్రత్యేక బహుమతి వుంటుంది.

గోపాలకృష్ణ జూనియర్ కాలేజి

రామమూర్తినగర్, నెల్లూరు - 3. ఫోన్: 327307

1996 ఇంటర్‌లో 98% ఫస్ట్‌క్లాసులు సాధించిన మీ జూనియర్ కాలేజిలో

- ఇంటర్ M.P.C., Bi.P.C. కోర్సులలో అడ్మిషన్లు జరుగుచున్నవి.
- సీనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభం: 28-5-97
- జూనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభం: 9-6-97

1996 లో మా జూనియర్ ఇంటర్ TOP RANKERS



వి. వేణుగోపాలరావు 440/470 | కె. గోపికృష్ణ 426/470 | కె. శ్రీనివాస్ 422/470 | యస్. స్వప్న 404/470

భాగ్యరాజా నిర్ణయం మార్చుకోలేదు

ఫ్యామిలీ సెంటిమెంట్‌ను కామెడీ టచ్‌తో మేళవించి సినిమాలు తీయడంలో దిట్ట, కథకుడు, దర్శకుడైన భాగ్యరాజా దిల్ ఆయన ఇక నుంచి నటించబోరని నిర్ణయించు కొన్నారట. కారణమడిగితే అద్దంలో చూసుకొంటే నా ముఖం ముదిరిపోయినట్లు నాకే అనిపిస్తోంది. పైగా కొత్తవాళ్లు చాలా మంది పరిశ్రమలో ప్రవేశిస్తున్నారాయి. అంచేత ఇటు పైన దర్శకత్వం మాత్రం వహించాలని కొంటున్నానని నిర్ణయం ప్రకటించారు. ఇట్లా వయసు మీరిన వారంతా ఆలోచిస్తే ఎంత బాగుంటుంది.

బ్రిటన్ నూతన ప్రధాని

బ్రిటన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది. లండన్‌లో 18 ఏళ్లుగా కన్సర్వేటర్ పార్టీ పాలన కొనసాగుతుంది. ఈ ఎన్నికల్లో 659 పార్లమెంటు స్థానాలకు 419 స్థానాలు లేబర్ పార్టీ గెల్చుకొంది. లేబర్‌పార్టీ నాయకునిగా టోనీబ్లెయిర్ గత 150 ఏళ్ల కాలంలో అతి పిన్నవయస్కుడైన బ్రిటిష్ ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

మిస్‌యూనివర్స్

ఈయేడు మిస్ యూనివర్స్‌గా మిస్ అమెరికాకు చెందిన బ్రూక్ మహిలానీని ఎంపికయ్యింది.

నటుడైన మరో దర్శకుడు

గతంలో చాలా మంది దర్శకులు నటులయ్యారు. అదే కోవలో యువదర్శకుడు రవిరాజా పినిశెట్టి కూడా 'ఆరోప్రాణం' చిత్రంలో హీరోయిన్ సౌందర్యకు తండ్రిగా నటిస్తున్నారు.రవిరాజాది ఈ చిత్రంలో మిలట్రి ఆఫిసర్ పాత్ర. కొత్త దనం కోసం రవిరాజాను ఒప్పించినట్లు నిర్మాతలు చంటి, శ్రీనివాసరెడ్డి చెబుతున్నారు.

వారసులు

సినీ సంగీత ప్రపంచంలో గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, దర్శకుడు ఇళయరాజాకు తిరుగేలేదు. చిన్న వయసులోనే వారి కుమారులు కూడా ఈ రంగంలోకి వచ్చేశారు. ఇళయరాజా కుమారుడు కార్తీక్ రాజా పాడుతూ, సంగీత దర్శకత్వం కూడా నెరుపుతున్నాడు. బాలసుబ్రహ్మణ్యం కుమారుడు చరణ్ మాత్రం పాటలతో ప్రస్తుతం సరిపెట్టు కొంటున్నాడు. కార్తీక్‌రాజా, చరణ్ కలసి ఇటీవల ఒక తమిళ చిత్రంలో కలసి పాడి తమ సత్తా చాటుకున్నారు.



సుమన్ రంగనాథ్ తెలుగు!



హీరోయిన్ సుమన్ రంగనాథ్ తెలుగు, హిందీ చిత్రాల్లో పట్టు సాధించ లేకపోయింది. అయితే 'ఆషికి' హీరో రాహుల్ రాయ్‌తో విచ్చల విడిగా సాగించిన ప్రేమాయణంతో వార్తల్లో చోటు చేసుకొందామె. రాహుల్‌తో పెళ్లి నిశ్చితార్థం కుదుర్చుకొన్నాక కూడా ఇతర బోయ్ ఫ్రెండ్స్‌తో తిరగడం అపలేదట. ఇదేమిటని ఎవరైనా అడిగితే బయట తిరగడం, సరదాగా ఎంజాయ్ చేయడం నాకిష్టం. కాదనేదెవరు? నా తిరుగుడును గూర్చి అడగాల్సింది రాహుల్; మిగతా వాళ్లకు ఏహక్కు వుందని ఎదురు ప్రశ్నిస్తుందామె!

దెయ్యం పాత్రలపై మోజు!

హాలివుడ్ నటిమణి జూలియా రాబర్ట్స్ ప్రతిభ వున్న నటిమణి. సినిమాల్లో క్లిష్టమైన పాత్రలు వున్నాయని తెలియగానే ఆమె నిర్మాతలకు ఫోన్ చేసి, తనకు ఆ పాత్ర ఇవ్వమని అడుగుతుంది. ఇటువంటి నటిమణి ఈ మధ్య దెయ్యం పాత్రలపై ఎందువల్లో మక్కువ పెంచుకొంది. ప్లాట్ లైనర్స్ చిత్రంలో ఈమె పోషించిన దెయ్యం పాత్రకు పేరు రావడంతో, మరో దెయ్యాల చిత్రం"మన్‌హటన్ ఘోస్ట్ స్టోరీ" ఈమె బుక్కయ్యింది. దెయ్యం పాత్రల పోషణలో మంచి నటనను ప్రదర్శించే అవకాశం వుంటుందని జూలియా చెబుతుంది. ఎవరి పిచ్చి వారికానందం.

'ఈ టీవీ' పుణ్యం

ఈ టివిలో వచ్చే పాడుతా తీయగా కార్యక్రమంలో యువ గాయని గోపిక పూర్ణిమ మంచి ప్రతిభ చూపింది. ఈ కార్యక్రమానికి జడ్జిగా వచ్చిన సంగీత దర్శకుడు కీర్తి, పూర్ణిమను నిర్మాత అచంట గోపీనాథ్‌కు చెప్పి సినిమాల్లో పాడే అవకాశం ఇప్పించారు. భువన చంద్ర దేవుడు చిత్రం కోసం వ్రాసిన పాటను బాలు, చిత్రాలతో కలసి పూర్ణిమ పాడగా బాలకృష్ణ, రమ్యకృష్ణ, రుచితలపై దర్శకుడు రవిరాజా పినిశెట్టి చిత్రీకరించారు. టివి ఛానల్స్ మూలంగా కొందరు ప్రతిభావంతులైన యువగాయకులు పరిశ్రమకు పరిచయమైతే అదే పదివేలు.

డిసిసి

7 పేజీ కొరవ

చచ్చేనా – ఎందుకొచ్చిన అలసట అనుకొని పార్టీ సభ్యత్వ ఫారాలు కట్టకట్టి మూలపారేసిన మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానందరెడ్డి ఆ ఫలం అనుభవించారు. నెల్లూరు టౌన్‌లో ఆయన్ను ప్రక్కన పెట్టి మాజీ ఎమ్మెల్యే కెవి సుబ్బారెడ్డి ఇచ్చిన పేర్లతో పిసిసి, డిసిసి సభ్యత్వాల జాబితా ప్రకటించారు. ఆయన సంకట పరిస్థితి చూడలేక, యానాదిరెడ్డితో పాటు చివరన రెండవ బ్లాకులో పదవులిచ్చి పరువు నిల్పారు. ఈ ఆలస్యానికి అపరాధం – పిసిసి మెంబర్‌షిప్ తనకు కాకుండా, మాజీ ఎమ్మెల్యే గౌస్‌మొహిద్దీన్‌కు దక్కడం.

* * *

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సి. ప్రవీణ్‌కుమార్ రెడ్డి వర్గాల సంకెళ్లు త్రెంచుకొని, మాగుంట సంస్థానంపై ఆశలు వదలుకొని, జనార్దన రెడ్డిగారి ఆశ్రయం కోరడం ఈ ఎన్నికల విశేషం. ప్రతం చెడినా ఫలం దక్కలేదన్నట్లు – రూటు మార్చినా పార్టీ సభ్యత్వం లభించ లేదు.

* * *

ఫైర్ బ్రాండ్ యూత్ పొలిటీషియన్‌గా గుర్తింపు పొందిన ఎన్ఎస్‌యుఐ మార్కు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎందువల్లో పార్టీ సభ్యత్వాలు తిరస్కరించినా సైలెంట్‌గా సర్దుక పోయారు. అనువుకాని చోట అధికుల మనరాదన్న సూక్తిని అక్షరాలా పాటించి, సర్దుకున్నాడు. చేవూరు దేవకుమార్ రెడ్డి రూట్‌లో కొత్త ఆశ్రయాల కోసం యత్నించాడని వార్తలు వచ్చాయి కాని అది కేవలం ఇన్‌ఫర్మేషన్ ఫోన్‌కాల్ తప్ప ఇంతిమసీ రింగ్ కాదని వివరణ వచ్చింది.

* * *

జిల్లా కాంగ్రెస్ ఎన్నికల కథాక్రమం ఇది! ఈ కథ పరిత్యాగరహ పారాంకం – జనార్దన రెడ్డిగారికి ఎదురువిల్లి ఎవ్వరూ ప్రతికి బట్టగట్ట లేరన్న విజం. అది స్పష్టంగా నిరూపితమైంది కాబట్టి – భవిష్యత్‌లోనైనా పెద్ద మనసు చేసుకొని ఆయన; సర్దుబాటుకు సిద్ధపడి తతిమా వారు ఒకేమాట, ఒకే బాణమన్న రామాదర్శంతో వ్యవహరించ గల్గితే జిల్లాలో పార్టీ బాగుపడుతుంది.

జయంతి

13వ పేజీ కొరవ

జమీందారుల పెత్తనంలో నానా యాతన అనుభవిస్తుండిన రైతులను కాపాడ డానికి, జమీందారీ పరిపాలన విధానం రద్దు చేయించ డానికి మహోద్యమం ప్రారంభించి, అందుకు ప్రచార వేదికగా ఈ జమీన్‌రైతు పత్రికను ప్రారంభించా రాయన. సాక్షాత్తు గాంధీ మహాత్ముడే రామానాయుడు గారి కృషిని మెచ్చి ఆయన నోటి వెంట పాటల రూపంలో జమీందారీ విధానంలో రైతుల దుస్థితిని విని, అర్థం చేసుకొని, జమీందారీ పద్ధతి దేశవ్యాప్తంగా రద్దు కావాలని ప్రకటించారు. దేశంలోని రైతులందరూ జమీందార్ల పీడ విరగడై నందుకు రామానాయుడు గారికి కృతజ్ఞులై వుండాలి.

అంతటి సహకారంతో, సంకల్పబలంతో స్థాపించిన పత్రిక కాలక్రీ జమీన్‌రైతు గత 68 సంవత్సరాలుగా విరంతరాయంగా ప్రచురిత మౌతూంది. ప్రపంచంలోనే ఇంతటి వయస్సు కల్గిన వజీవ పత్రిక మరొకటి లేదు. జమీన్‌రైతుతో పాటు స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచు కున్న కృష్ణా పత్రిక, ఆంధ్ర పత్రిక వంటివన్నీ కాలగర్భంలో కలిసి పోయాయి. జమీన్‌రైతు ఒక్కటే జీవకళతో జీవనం సాగిస్తూంది. మరొక రెండేళ్లలో ప్లాటినం జూబిలీ జరుపుకో బోతూంది; మరి తెలుగు పత్రికలూ సమీప భవిష్యత్‌లో ఇంతటి గొప్ప గౌరవం లభించే అవకాశం లేదు.

గర్భిణీస్త్రీలు

4వ పేజీ కొరవ

ఫిట్సు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఈ లక్షణాలు వున్నవారు ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టరును సంప్రదించి, బిపి చెక్ చేయించుకొని జాగ్రత్త పడాలి. వీరి మూత్రంలో ఆల్బుమిన్ వుండే అవకాశ ముంది. వ్యాధి తొలిదశలోనే డాక్టరు ద్వారా బిపి గుర్తించి చికిత్స చేయించు కొంటే తల్లి, బిడ్డ క్షేమంగా వుండే అవకాశ ముంటుంది.

వైద్య సహాయం సరైన సమయంలో అందక పోయినా లేదా వ్యాధిని నిర్లక్ష్యం చేసినా మెదడులో రక్తస్రావం జరిగి ఫిట్సు రావడం, కోమాలోకి పోయి చనిపోవడం లేదా కిడ్నీలు చెడిపోవడం, తూరి తిత్తులలో నీరు చేరడం, గుండె పరిగ్ పనిచేయక పోవడం వంటి ప్రమాదాలు సంభవిస్తాయి.


కొంతమంది గర్భంలో బిడ్డ సరిగా ఎదగక పోవడం లేదా గర్భంలోనే చనిపోవడం కూడా జరుగవచ్చు.

కాబట్టి గర్భవతులు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా డాక్టరు ద్వారా బిపి చెక్ చేయించు కొంటూ వుండాలి.

K.S.R. జూనియర్ కాలేజీ & కోచింగ్ సెంటర్
కడికంబజార్ సెంటర్, స్టోవ్‌హౌస్ పేట, నెల్లూరు-2
Inter -- MPC, BiPC, MEC, CEC లకు అడ్మిషన్లు జరుగుచున్నవి. వివరములకు
డైరక్టర్
K. సుబ్బారావు, AMIE.,

నూర్ బాంబే శారీస్ షోరూమ్
(అప్సర స్వీట్స్ దగ్గర), పెద్దబజారు, నెల్లూరు-1
మా వద్ద పూనమ్, మైక్రో జార్జెట్, మైక్రో పూనమ్, మార్బుల్, కాటన్ చీరలు సరసమైన ధరలకు పంజాబీ, నేటి డ్రస్సులు లభించును.

వారం వారం బంగారం
ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!
ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం తెల్పి, కూపన్ కత్తిరించి జూన్ 30 తేది లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; ఐదు గ్రాముల బంగారు చైన్ బహుమతిగా గెల్చుకోండి. తే 29.6.1997 ది ప్రసారం చేసిన సాయంత్రం తెలుగు సినిమాకి సంగీత దర్శకుడు ఎవరు?
సమాధానం కూపన్ నంబరు – 4
పేరు: .....
చిరునామా: .....
.....
వారం వారం బంగారం స్పాన్సరర్: గోల్డ్ ప్యాలెస్
జైన్ దేవాలయం ఎదురుగా, మండపాల వీధి, నెల్లూరు



"నేత్రదాత" తిరుమూరు కమలమ్మ

మరణం : 16-05-96

ప్రథమ వర్ధంతి

మాకు దైవ సమానురాలైన

కీ॥శే॥ తిరుమూరు కమలమ్మ గారు

భౌతికంగా మమ్ము వీడి సంవత్సరమైనా

మీ గత స్మృతులను

స్మరించుకుంటూ

భర్త - తిరుమూరు బలరామి రెడ్డి

మనుమలు:	మనుమరాండ్రు	కుమారులు:	కోడళ్ళు
టి. విజయశేఖర్ రెడ్డి (USA)	టి. వాసవి (USA)	తిరుమూరు వరదారెడ్డి (USA)	టి. మల్లీశ్వరి (USA)
టి. విక్రమ్ సుందర్ రెడ్డి (USA)	టి. లక్ష్మీ (USA)	టి. ప్రసాద్ రెడ్డి (USA)	టి. జయశ్రీ (USA)
టి. శ్రీనివాసులు రెడ్డి (USA)	కె. సుధా మాధురి - వెంకట కృష్ణారెడ్డి	టి. కృష్ణా రెడ్డి	
యస్. వెంకటేష్ రెడ్డి	యం. మౌనిజ - శ్రీధర్ రెడ్డి	కుమార్తెలు:	అల్లుళ్ళు:
యస్. శ్రీనివాసులు రెడ్డి		యన్. శ్రీదేవమ్మ	యన్. రమణా రెడ్డి
యన్. శ్రీధర్ రెడ్డి - జ్యోతి	ముని మనుమరాండ్రు	యస్. భూదేవమ్మ	యస్. సిద్ధా రెడ్డి
పి. శ్యామ్ సుందర్ రెడ్డి	శ్రీవిజ	పి. శారదమ్మ	పి. సుబ్బారెడ్డి
పి. వివిల్ కుమార్ రెడ్డి	శ్రీజ రెడ్డి	జి. రమణమ్మ	
ముని మనుమలు:			
కె. నికుంజ్ విహారి			
యన్. శ్రీహర్ష రెడ్డి			

నీటి సంఘాలకు అలివిమాలిన అధికారాలు!

నీటి వినియోగ దారుల సంఘాలకు ఎన్నికలు జరుగ బోతున్నాయి. నామినేషన్ల తంతు ప్రారంభం కానున్నది. కాని ఇప్పటి వరకు ఈ సంఘాల పట్ల రైతాంగానికి కనీస పరిజ్ఞానం లేదు. వాటి స్వరూప స్వభావాలు తెలియవు.

నీటి సంఘాల ఏర్పాటు, ఎన్నికల బాధ్యత కలెక్టరది కాని ఆయనా సరైన సమాచారం లేక అయోమయంలో వున్నట్లుంది. ఇందుకోసం చేసిన చట్టం సైతం సమగ్రంగా లేదు. అందులో చాలా ప్రశ్నలకు సమాధానాలు లభించడం లేదు. దశాబ్దాల తరబడి నడుస్తున్న నీటి పంపక విధానాన్ని, వ్యవస్థను సమూలంగా మార్చివేసే ఒక సంస్కరణను ఇంత హడావుడిగా, అందరగా, అస్తవ్యస్తంగా జరిపించడం విచారకరం. ప్రభుత్వం అంతటి పొరపాటు పని ఎందుకు చేస్తున్నదో అర్థం కావడం లేదు.

సేద్యపు నీటి పారుదల వ్యవస్థలో రైతులను భాగస్వాములను చేసి, నీటిని సక్రమంగా వినియోగించడం – ఈ సంఘాల ప్రధాన లక్ష్యం. నీటి పారుదల వ్యవస్థ అధికారుల పర్యవేక్షణలో వుండడం వల్ల కాలువలు, చెరువులు దెబ్బతిని పోతున్నాయి. సకాలంలో రిపేర్లు జరగడం లేదు. జరిగినా సక్రమం కాదు. ఫలితం – పైర్లకు నీరందక పోవడం; నీరు వృధా కావడం. రైతులకి నీటి పంపిణీ బాధ్యత అప్పచెప్తే ఈ సమస్యలు తొలగిపోతాయని భావించి ఈ చట్టం చేశారు.

ఇది మూడు అంచెల వ్యవస్థ. క్రింది స్థాయిలో నీటి వినియోగదారుల సంఘాలు; మధ్యలో పంపిణీ కమిటీ; పైన ప్రాజెక్టు కమిటీ వుంటాయి. చెరువు లేదా ఆనకట్ట లేదా కాలువలకు వుండే తూముల ఆధారంగా ఆ తూము క్రింద నీరు పారే ఆయకట్టు భూమిని గుర్తించి ప్రాథమిక నీటి వినియోగదారుల సంఘం ఏర్పరుస్తారు; చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ఒకే సంఘంగా గుర్తిస్తారు. కాలువ పారుదల ప్రాంతాలు వేల ఎకరాలలో వుంటే, వాటిని విడదీసి, విడివిడి సంఘాలు ఏర్పరుస్తారు. ఈ సంఘాలకు ఆ తూము లేదా గ్రామం పేరు పెట్టారి. ప్రతి సంఘాన్ని 4కి తక్కువ కాకుండా, పదికి మించకుండా ప్రాదేశిక నియోజక వర్గాలుగా విభజించాలి.

రైతులకింకా చట్టం పట్లు అవగాహన రాలేదు; వచ్చి వుంటే పోటీలింకా తీవ్రంగా వుండేవి

ఆ ప్రాంతంలో పొలం వుండి పారుదల హక్కు కల్గిన ప్రతి రైతూ ఈ సంఘంలో సభ్యుడౌతారు. పొలం విస్తీర్ణంతో సంబంధం లేదు; ఒకరి పేరుతో ఎకరా వున్నా, యాభై ఎకరాలున్నా ఒక ఓటే వస్తుంది. ఎవరైనా, రైతు తన పొలం కౌలుకు ఇచ్చి వుంటే – కౌలుదారుకి సభ్యత్వం వస్తుంది; పొలం యజమానికి రాదు. ఒక్కొక్కరికి ఎన్నిచోట్ల పొలం వున్నా ఒకేఒక ప్రాదేశిక నియోజక వర్గం నుంచి మాత్రమే సభ్యత్వం లభిస్తుంది. వీరందరికీ ఓటు హక్కు వుంటుంది. ఈ ఓటర్లు ఒక మేనేజింగ్ కమిటిని ఎన్నుకొంటారు. ఒక్కొక్క ప్రాదేశిక నియోజక వర్గం నుంచి ఒక్కొక్క సభ్యుడ్ని, మొత్తం మీద ఒక అధ్యక్షుడ్ని ఎన్నుకొంటారు. రైతులు ప్రాదేశిక సభ్యుడికి, అధ్యక్షుడికి కూడా ఓటు చేయాలి. ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరుగుతుంది. ఇది ప్రథమ దశ.

రెండవ అంచెలో – ఒక పెద్ద నీటి పంపిణీ వ్యవస్థ క్రిందకు వచ్చే సంఘాల న్నింటినీ కలిపి పంపిణీ కమిటీ ఏర్పాటు చేస్తారు. ప్రాథమిక సంఘాల అధ్యక్షులు ఇందులో ఓటర్లు. దీనికి మేనేజింగ్ కమిటీ వుంటుంది. ఈ కమిటీకి కనీసం ఐదుగురు సభ్యులను ఎన్నుకోవాలి. వారిలో ఒకరిని అధ్యక్షుడిగా ఎన్నుకొంటారు. ప్రాథమిక సంఘాలకు కాని, వీటికి కాని పదవీ కాలపరిమితి మూడు సంవత్సరాలు.

చివరి దశలో ప్రాజెక్ట్ కమిటీ వుంటుంది. పంపిణీ కమిటీల అధ్యక్షులు ఇందులో ఓటర్లు. దీని మేనేజింగ్ కమిటీకి 9 మందికి మించకుండా సభ్యులను ఎన్నుకోవాలి; అధ్యక్షుడు వుంటాడు.

ఈ కమిటీ లన్నింటినీ పర్యవేక్షించడానికి ప్రభుత్వం హైదరాబాద్‌లో ఒక అపెక్స్ కమిటీ నియమిస్తుంది. అందులో సభ్యుల నియామకం ప్రభుత్వ ఇష్టం; ఎన్నికలు జరగవు.

ఇదీ స్థూలంగా ఈ కొత్త వ్యవస్థ స్వరూపం. నెల్లూరు జిల్లాలో 861 ప్రాథమిక నీటి సంఘాలు, 5200 ప్రాదేశిక నియోజక వర్గాలను ఏర్పాటు చేశారు. పంపిణీ కమిటీలు, ప్రాజెక్ట్ కమిటీలు ఇంకా ఏర్పడలేదు. నెల్లూరు, సంగం ఆనకట్టలు; నెల్లూరు, కలిగిరి వంటి చెరువులు; కావలి, కనుపూరు, జాఫర్ సాహెబ్, దగదర్తి – వంటి కాలువల స్థాయిలో పంపిణీ కమిటీలు ఏర్పడతాయి; సోమశిల, కండ్లేరు, గండిపాళెం వంటి ప్రాజెక్టు కమిటీలు ఏర్పడతాయి.

ప్రాథమికం నుంచి ప్రాజెక్ట్ స్థాయి వరకు ఈ సంఘాలకు విస్తృత అధికారాలు కల్పిస్తున్నది చట్టం.

ఈ సంఘాలు అమలులోకి

కొరవ 14 పేజీలో

డెబ్బయ్యేళ్ల చరిత్ర కల్గిన జీవమున్న పత్రిక జమీన్‌రైతు

జమీన్‌రైతు సంస్థాపకుడు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామా నాయుడు గారి పేరిట ఏటా ఒక జర్నలిస్టును సత్కరించడం సాంప్రదాయం. దాదాపు పాతికేళ్ల క్రితం ప్రారంభమైన ఈ సత్కారం ఈనాటికీ నిర్విఘ్నంగా కొనసాగుతూంది. తెలుగు జర్నలిజంలో ఉద్ధండులైన వారెందరో ఈ సత్కారం అందుకున్నారు. నార్ల వెంకటేశ్వర రావు, గోరాశాస్త్రి, విద్వాన్ విశ్వం, నండూరి రామమోహన రావు, రామోజీ రావు, శివలెంక రాధాకృష్ణ, రామలక్ష్మి ఆరుద్ర, మాలతి చందూర్, దాసరి నారాయణ రావు, మామిడిపూడి పట్టాభిరాం, టి. పద్మనాభరావు, ఐ. వెంకట్రావు, పొత్తూరి వెంకటేశ్వర రావు, రాఘవాచారి తదితరు లంతా అవార్డు అందుకున్నవారే. హిందు ఆంగ్ల దినపత్రిక హైదరాబాదు బ్యూరో ఛీఫ్ శ్రీ ఆర్‌జె రాజేంద్ర ప్రసాద్ ఈ సంవత్సరం సత్కారం స్వీకరించ బోతున్నారు.

రాజేంద్ర ప్రసాద్ గారు అరుదైన జర్నలిస్ట్. జర్నలిజం వృత్తిలో నీతి, నిజాయితీలకు నిదర్శనం కావాలనుకొనే వారెవరైనా ఆయన్ను ఉదాహరణగా తీసుకోవచ్చు.వృత్తి పట్ల ఆయన నిబద్ధత సైతం ప్రశంస నీయమైనది.

హిందు రాజేంద్ర ప్రసాద్‌కు రామానాయుడు జయంతి సన్మానం

ఒక జర్నలిస్ట్ నిజాయితీగా బ్రతకడం చాలా కష్టం; అందులోనూ హైదరాబాదు వంటి రాజధాని నగరంలో అది మరీ కష్టం. అధికారానికి, అధికారంలో వుండే నేతలకు అతి దగ్గరగా మసల వలసి వుంటుంది రాజధాని విలేఖరులు. అధికారం అందుకోవడానికి పత్రికలను వారధులుగా వుపయోగించ దలచిన నాయకులు పత్రికల వారిని ప్రలోభ పెట్టడానికి తమ నేర్పునంతటినీ ప్రదర్శిస్తుంటారు. ఆ వలలో చిక్కకుండా వ్యక్తిత్వం కాపాడు కోవడానికి ఎంతో అరుదైన నిగ్రహం కావాలి. అది రాజేంద్ర ప్రసాద్ గారిలో పుష్కలంగా వుంది. అందుకు అభినందనగానే ఈ పురస్కారం.

జమీన్‌రైతు వ్యవస్థాపకులు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామా నాయుడుగారు తెలుగు జర్నలిజం పితామహులు, మేధావులకు మాత్రం పరిమితమై, గ్రాంధిక భాషలో నడుస్తుండిన తెలుగు పత్రికలలో పల్లెటూరి భాషను ప్రవేశపెట్టి, పల్లెసీమలకు పెద్ద పీట వేసిన తొలి జర్నలిస్ట్ ఆయన. వెంకటగిరి

కొరవ 12 పేజీలో



ఆరోజు అమ్మాయి అంటే తనకు చచ్చేంత ఇష్టమంటున్నది జాహీచావ్లా. సమకాలీన సంఘటనలపై లక్ష్మణ్ నిశిత పరిశీలనా శక్తి నవ్వు ముగ్ధురాలివి చేస్తుంది. పైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక తెరిస్తే వార్తలవీపై ప్రక్కన పెట్టి ముందుగా ఆయన కార్టూన్ చూస్తాన్నేను. అందులో సగటు మానవుడి చిత్రీకరణ అంటే నాకెంత ప్రేమో చెప్పలేను అన్నది జాహీ.

జాహీ వంటి ఈజీ గోయింగ్ షీ లేడీలో ఇంతటి మంచి ప్రేమ వుండడం ఆశ్చర్యమే.

కాంచన అబద్ధాలు చెబుతుంది

బెంగుళూరు, ఎలహంక న్యూటవున్ విశ్వేశ్వరాలయంలో గుడిమెట్లు శుభ్రం చేస్తూ, ప్రక్కనే వున్న పూరి గుడిసెలో ఒకనాటి అందాలనటి కాంచన నివసిస్తుంది. ఈ దుస్థితికి తన తల్లిదండ్రులే కారణమని ఆరోపించిందామె. కాని ఆమె తండ్రి శాస్త్రి మాత్రం కాంచన అబద్ధాలు చెబుతుందంటున్నారు. కూతురు సుఖాన్ని ఏ తల్లిదండ్రులు కాదంటారని; ఆమెకు తాను 8 మంది ఐఎఎస్ ఆఫీసర్ సంబంధాల తెస్తే కాంచనే తోసి రాజందని ఆయన ఆరోపించారు. సినీ 'మాయ' ప్రపంచంలో బంధాలు, అనుబంధాలు కూడా మాయే కాబోలు.

"డాక్టర్ అయితే బాగుంటుంది"

తన కళ్లతో ప్రేక్షకులను కట్టిపడేసే కనబాక్షి భాను ప్రియకు ఈ మధ్య పెళ్లి మీదకి మనసు మళ్లింది. ఈ విషయాన్ని తల్లికి చెప్పి సిగ్గుపడి పోయిందట. అయితే వరుడు ఎంపికకు మాత్రం కొన్ని షరతులు విధించిందామె. డాక్టర్‌ను కాని బిజినెస్ మాగ్నెట్ కాని వరునిగా చూడమని చెప్పిందట. సో ఆనక్తి ఉంటే డాక్టర్లు బిజినెస్ మాగ్నెట్లు ప్రయత్నించ వచ్చు.



We teach & sell
SOFT TOYS
At :
27/156,Siromani Street,
Opp.line of Raja Rajeswari Temple
A.K.Nagar, Nellore - 4.

T.T.C. – 1997
● నోటిఫికేషన్ జూన్ మొదటి వారంలో వెలువడునున్నది.
● జూన్ 1, 7, 12, 15వ తేదీలలో బ్యాచ్‌లు ప్రారంభం
దీప్తి కోచింగ్ సెంటర్ // చాకలివీధి, వి.ఆర్.సి. సెంటర్ నెల్లూరు -1.

మీ అదృష్టం మీ చేతిలోనే ఉంది
2 సం॥లు ఇంటర్ కొరకు తల్లిదండ్రులు డబ్బు, విద్యార్థుల కాలం ఎందుకు వృధా చేస్తున్నారో మీకు తెలుసా! తెలియకా!
8th or 10th Fail అయినవారు 2 సం॥లో ఇంటర్ చదివే సువర్ణావకాశం ఒకే సం॥ లో ఇంటర్మీడియట్ కేవలం - 5 పేపర్లు మాత్రమే
(NOS, Min. of HRD Govt. of India, New Delhi వారి) గ్రూపులు M.P.C. (Computers), Bi.P.C., (Comp.), H.E.C., C.E.C., (Comp.)
NOS చేసిన, INTER చేసినవారు EAMCET, IIT, LAWCET వ్రాయవచ్చును.
వివరములకు
DIRECTOR : S.A. Hussain
MEHER INTERMEDIATE COLLEGE
Maintained by Sri Newton Educational Society,Regd. 248/93)
C/o. Newton COmputer Circle, Chakali Street, Near V.R.C, NELLORE

M మదన్ జూనియర్ కాలేజి & కోచింగ్ సెంటర్
ఆర్.టి.సి. బస్టాండ్ వద్ద, అరవింద నగర్, సుందర్ లాడ్జి సందు, నెల్లూరు -1
● ఇంటర్ M.P.C., Bi.P.C., (TM/EM) లలో అత్యుత్తమ శిక్షణ
● EAMCET కు ప్రత్యేక శిక్షణ
● జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్స్ చెప్పబడును.
● Maths లో Short Cut Methods తో ప్రత్యేక శిక్షణ కలదు.
విద్యార్థినీ విద్యార్థులకు వేరు వేరుగా హాస్టల్ వసతి కలదు.
వ్యాను సౌకర్యం కలదు
డైరెక్టర్ : వి. మదన్ మోహన్ Mathematics

టీచర్ల నియామకాల్లో ఛైర్మన్ చాలా సాహసించాడు!

నెల్లూరు మునిసిపాలిటీలో దాదాపు పదేళ్ళ నుంచి పెండింగ్‌లో వున్న 180 టీచర్ పోస్టులకు నియామకాలు పూర్తి చేశారు. అత్యంత వివాదాస్పదమైన నియామకాలివి. ఎప్పుడు ఎవరు వాటి జోలికి వెళ్ళినా టౌన్‌లో రచ్చరేగి పోయేది. 1992లో ఒకసారి వ్రాత పరీక్షలు సైతం నిర్వహించారు. కాని వాటి వాల్యుయేషన్ జరగక ముందే పోస్టులకు రేట్లు నిర్ణయింపబడి, దండకాలు జరగడం, న్యాయపర చిక్కుల్లో ఇరుక్కోవడం జరిగింది. అప్పటి నుంచి అవన్నీ పెండింగ్‌లో పడిపోయాయి.

ఛైర్మన్ వివేకానంద రెడ్డి చాలా సాహసించి వాటి దుమ్ము దులిపాడు. నిజంగా సాహసమే అది. ఏ మాత్రం పరిస్థితి అదుపు తప్పి, వేలంపాట మొదలై వుండినా వివేకా వ్యక్తిగత ప్రతిష్ట మంట గలిసిపోయి వుండేది. అంతటి ప్రమాదం పొందని తెలియడంతో పళ్లు దగ్గర పెట్టుకొని పనిచేశారు.



వాల్యుయేషన్ ప్రక్రియ మొత్తం డిఐఓ పర్యవేక్షణలో జరగడంతో పాటు, ఏ అభ్యర్థికి ఎన్ని మార్కులు వచ్చింది ఇంటర్వ్యూలు ముగిసే వరకు బయటకు చెప్పక పోవడంతో అవినీతికి సగం దారులు మూతపడ్డాయి. వ్రాత పరీక్షకు 90 మార్కులు; ఇంటర్వ్యూకు 10 మార్కులు ఇచ్చారు. అభ్యర్థులు వ్రాత పరీక్షలో అధిక మార్కులు తెచ్చుకొంటే – ఇంటర్వ్యూలో మార్కులే పడక పోయినా నష్టం లేదు; అక్కడ తగ్గితే ఇక్కడ పూర్తి 10 వేసినా దండగే. ఈ విధానంలో వేలం పాటకు ఆస్కారం లేకుండా పోయింది. నిజాయితీగా టీచర్ల నియామకం జరిగి పోయింది.

అప్పటికీ కొందరు కౌన్సిలర్లు అభ్యర్థులను మాయ చేసి, మభ్యపెట్టి డబ్బు దండుకున్నారట. 50 వేల ధర చెప్పి, బేరంలో 20 నుంచి 35 వేల వరకు నిర్ణయించు కున్నారట. ఇది కేవలం లాటరీ. ఉద్యోగం వస్తే తమ ప్రతాపమని చెప్పి, డబ్బులు జేబులో వేసుకోవడం; రాని వారికి సారీ చెప్పి తిరిగి ఇవ్వడం జరిగినట్లుంది. మునిసిపల్ కౌన్సిలర్లలో కొందరు మరీ ఆషాడ భూతులై పోతున్నారు. కాంట్రాక్టర్ల దగ్గర, ఇళ్ల ప్లానుల్లో తినేది చాలక – అయ్యవార్లు, అయ్యవారమ్మలనూ పీడించుక తినడానికి వారికి మనస్సెట్లా ఒప్పిందో మరి! అది అరుగు తుందంటారా?

అయితే ఇంటర్వ్యూ జరిగిన తీరులో పలు సందేహాలు, ప్రశ్నలు తలెత్తు తున్నాయని సిపిఎం పక్ష కౌన్సిలర్లు ఆందోళన ప్రారంభించారు. ఇంటర్వ్యూ కమిటీలో వారూ సభ్యులే; అక్కడ గమ్మున సంతకం పెట్టి, బయట కొచ్చిన తర్వాత రచ్చ చేయడం కేవలం రాజకీయమా?

ఇంటర్వ్యూలో ఏఏ అభ్యర్థికి ఎవరెవరు ఎన్నెన్ని మార్కులు వేసింది ప్రకటించా లన్నది వీరి అలజడి; అది బయట పడితే కమిటీ సభ్యులకు చాలా సంకటం. తెలిసిన వారికి తక్కువ మార్కులు వేసి వుంటే తిట్లు తప్పవు. దానికి భయపడే ఛైర్మన్ సిపిఎం ఆందోళనకు సమాధానం తిరస్కరించి నట్లుంది.

నీళ్ల సంఘాలు

13 పేజీ కొరవ

ఇంతటి విస్తృతాధికారాలు గల సంస్థల ఏర్పాటులో ప్రభుత్వం ఎంతో మెళకువ వహించి వుండాలి. మొదటగా వీటిపై రైతులకు అవగాహన కల్పించి వుండాలి. కాని అదేమీ జరగ కుండానే ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

ఈ వీటి సంఘాల ఫలితం – నీళ్లపై పిడబ్ల్యుడి పెత్తనం పోవడం; చిన్న కాంట్రాక్టర్ల వ్యవస్థ నిర్వీర్యం కావడం. కేవలం చెరువుల నిర్వహణ మాత్రమే పిడబ్ల్యుడి విభాగం డ్యూటీ ఇప్పుడు; తూము నుంచి నీరు దాటి బయట పడగానే రైతులదే పెత్తనం.

ఈ సంఘాలు భవిష్యత్ వ్యవసాయ అభివృద్ధిలో చాలా కీలక పాత్ర వహిస్తాయి. వీటిని సక్రమంగా అమలు చేస్తే పల్లెసీమలు పెరు పంటలతో సస్యశ్యామలమౌతాయి. కాని ఇందులోనూ రాజకీయాలు ప్రవేశించి, నీళ్ల పెత్తనం ఒక వర్గం చేతికి వెళ్లి – నీళ్లే కక్షల రూపంలో విషపు జ్వాలలు మండుతాయి.

ఈ సంఘాల నిర్వహణలో ప్రవేశ పెట్టిన మరొక మహత్తర సంస్కరణ – రీకాల్ విధానం. ఏ స్థాయి నీటి సంఘమైనా సరే – అధ్యక్షుడు లేదా మేనేజిమెంట్ కమిటీ సభ్యుడు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని భావిస్తే – మొత్తం సభ్యులలో మూడో వంతు మంది అతడ్ని దించి వేయడానికి నోటీసు ఇవ్వవచ్చు. ఆ తీర్మానం సాధారణ మెజారిటీతో – అంటే హాజరైన వారిలో సగం కంటే ఎక్కువ – ఆమోదించ గల్గితే అతడి పదవి ఊడిపోతుంది. కాని ఏడాదికి ఒకసారి మాత్రమే ఈ రీకాల్ నిబంధన వాడాలి.

వస్తే ఆయా తూముల క్రింద నీటి విడుదల, రైతులకు మోటల కేటాయింపు, కాలువల రిపేర్లు తదితరా లన్నింటికీ అవే బాధ్యత వహిస్తాయి. పంట పూర్తి కాలంలో ఏఏ రైతుకు ఎంతెంత సమయం పారుదలకు కేటాయించాలి అన్న విషయంలో నిర్ణయం వీరిదే. పంట కోతలు కాగానే కాలువల రిపేర్లు వీరే చేపడతారు. నీటి పన్ను వసూలు చేయించాల్సిన బాధ్యతా వీరిదే. ఆ పరిధిలోని రైతుల పొలం వివరాలు సంఘమే నిర్వహించాలి. రైతుల మధ్య నీటి పంపకం తగాదాలు పరిష్కరించి తీర్పు చెప్పే అధికారం కలిగి వుంటారు. తమ సంఘం నిర్వహణకు అవసర మనుకొంటే ప్రభుత్వంతో సంబంధం లేకుండా సంఘమే స్వయంగా అదనపు పన్నులు విధించ వచ్చు. ప్రభుత్వం కాలువల నిర్వహణకు నేరుగా నీటి సంఘాలకే నిధులు కేటాయిస్తుంది. ప్రభుత్వం దండే నీటి పన్నులో వీరికి వాటా నిర్ణయింప బడుతుంది. సంఘం తరపున బ్యాంకుల నుంచి అప్పు కూడా తీసుకోవచ్చు. కాలువలపై వుండే చెట్లు చేమల నుంచి వచ్చే ఆదాయమూ వీరి పరమౌతుంది.

స్థూలంగా ఆలోచిస్తే ఇటు రెవిన్యూ, అటు పిడబ్ల్యుడి విభాగాల అధికారాలన్నీ నీటి సంఘాలకు దత్తమౌతాయన్న మాట. డెల్టా స్థాయిలో రెండవ పంటకు నీరిచ్చే నిర్ణయం ఇప్పటి వరకు కలెక్టర్ చేస్తుండినాడు. ఆ అధికారమూ ఈ సంఘాలకే సంక్రమిస్తుంది. అయితే చెరువులు, ప్రాజెక్టులపై నీటి సంఘాలకు బోక్యం వుండదు. వాటి తూముల నుంచి కాలువలకు నీళ్లు [illegible]

ముంబాయి ఫిల్మునగరి పేరుమార్పు

బొంబాయి సిటీ పేరు మార్చి ముంబాయిగా నామకరణం చేశారు. ముంబాయిలో వున్న ఫిల్మునగరిని "దాదా సాహెబ్ ఫాల్కే చిత్రనగరి"గా పేరు మార్చమని సినీ ఆర్టిస్టు అసోసియేషను (సి.ఎ.ఎ.) వారు కోరారు. ఈ సందర్భంగా సినీ ఆర్టిస్టు అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన ప్రముఖ సినీనటి ఆషాఫరేఖ్ మహారాష్ట్ర కల్చరల్ అఫేర్సు మంత్రిగారికి ఒక నివేదికను సమర్పించాడు.

దాదా సాహెబ్ ఫాల్కే, మన దేశంలో మూగ సినిమా నిర్మాణ కాలంలో, సినిమా నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ప్రథముడు. సినిమా కళాభివృద్ధికి ఎంతో కృషి సల్పినవాడు. అందుకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఒక ఉత్తమ సినీ కళాకారుడికి ఆయన పేరున "దాదా సాహెబ్ ఫాల్కే" అవార్డును ప్రదానం చేస్తున్నారు. ఇది ఒక ప్రతిష్టాత్మకమైన అవార్డు.

అవార్డు స్థాయిలేని తెలుగు సినిమాలు!

1996 సంవత్సరంలో ప్రకటించిన జాతీయ చలన చిత్ర అవార్డుల పట్టిక చూసి తెలుగు సినిమా పరిశ్రమ తలదించు కోవాల్సిన పరిస్థితి దాపురించింది. దేశంలో అత్యధిక సినిమాలు నిర్మించే తెలుగులో బేబి కావ్యకు లిటిల్ సోల్జర్స్‌లో బేమగ్గా నటించి నందుకు ఉత్తమబాల నటిగా అవార్డు మాత్రమే వచ్చింది. మరే ఇతర అవార్డులు రాలేదు. గుడ్డిలో మెల్లగా ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'నాగార్జున తీసిన నిన్నే పెళ్లాడతా' అవార్డు గెల్చుకొంది. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాటకు తెలుగులో ఏ చిత్రానికి అవార్డు రాకపోయినా తమిళంలోని 'మిన్నారవనపు' చిత్రంలో పాడి నందుకు ఉత్తమ గాయకునిగా బహుమతి సందుకొన్నారు. గత కొన్నేళ్లుగా జాతీయ అవార్డుల పట్టికలో తెలుగు సినిమాలు చోటు చేసుకోవడం లేదు. కారణం పత్తా వున్న సినిమాలు తెలుగు దర్శక, నిర్మాతలు నిర్మించిన పోవడమే కారణమేమో?

తెలుగులో వడివేలు

డబ్బింగ్ చిత్రాలు ప్రేమికుడు, ప్రేమదేశంలో తమిళ నటుడు వడివేలు అందించిన హాస్యం అందర్నీ ఆకర్షించింది. కామెడీ పండించడంలో సిద్ధహస్తుడైన వడివేలు తెలుగు చిత్రం ఆరోప్రాణంలో తొలిసారిగా నటిస్తున్నాడు. ఈ చిత్రం క్లిక్ అయితే వడివేలు తెలుగు హాస్యనటులకు పోటీ అవుతాడేమో?



ప్లాట్, షాపురూము అమ్మబడును

నెల్లూరు ఆటోనగర్ ఫేస్-1, ప్లాట్‌నెం.224 నందు 39 అంకణముల స్థలంలో 11 అంకణముల కట్టుబడి కల్గిన షాపురూము, మంచినీటి బావి, టాయిలెట్స్, చల్లనిగాలి నిచ్చే కొబ్బరిచెట్లు, అన్ని సౌకర్యములు కల్గిన ప్లాటు, షాపురూము అమ్మబడును. వివరములకు

శ్రీ మల్లికార్జున ఆటోమొబైల్స్
5/386, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు - 524 002
ఫోన్స్: Shop 327420, Res. 325525

సిద్ధార్థ జూనియర్ కాలేజ కోచింగ్ సెంటర్
(రెసిడెన్షియల్ & నాన్‌రెసిడెన్షియల్)
చాకలి వీధి, నెల్లూరు -1. ఫోన్: 328843
ఇంటర్ M.P.C., Bi.P.C., M.E.C., గ్రూపులకు
అడ్మిషన్లు ప్రారంభమైనవి
మావద్ద చేరిన ఇంటర్ విద్యార్థులకు
ఉచిత కంప్యూటర్ శిక్షణ.
పూర్తి వివరములకు డైరెక్టర్ యం.జె. సురేష్ రెడ్డి, M.Sc.,

పొలం, ప్లాట్లు అమ్మకం

నెల్లూరు టౌన్ మూలపేటకు 10 కి.మీ. దూరంలో, బొగ్గువాడ బ్రిడ్జికి దగ్గరలో 11 కోట్ల దొడ్ల డయరీ ప్రాజెక్టుకు మరియు డాక్టర్ సివి రామన్ విద్యా సంస్థలకు మధ్యలో నరసింహపురం మెయిన్ రోడ్డు ప్రక్కన, పరిశ్రమలకు లేదా విద్యా సంస్థలకు పనికి వచ్చు 15 ఎకరముల పొలం –

నెల్లూరు టౌన్ మూలపేటకు 2 కి.మీ దూరంలో నరసింహపురం మెయిన్ రోడ్డుకు ఆనుకొనివున్న ఆ2.40సెం. పొలము –

నెల్లూరు టౌన్ రామలింగాపురంలోని P.W.D ఆఫీసు సమీపంలో బైపాస్ రోడ్డు దగ్గరగల 3 ప్లాట్లు –

నెల్లూరు టౌన్ పొదలకూరు రోడ్డులో తెలుగు గంగ ప్రాజెక్ట్ క్వార్టర్స్ ఎదురుగా, తూర్పు ఫేసింగ్ గల 3 ప్లాట్లు అమ్మబడును

వివరములకు
P. సుధాకరరెడ్డి, 14/114, కాపువీధి, నెల్లూరు. ఫోన్ - 327035

చంద్రబాబు

1 వ పేజీ కొరవ

బ్లూఫిలిం చూడడం నేరమేమీ కాదు; కానీ ఒక బాధ్యతాయుత పదవిలో వుండే వ్యక్తి పాటించ వలసిన సభ్యత, సాంప్రదాయాలను బట్టి చూస్తే – అది పొరపాటు. ఆ సింగపూర్ పత్రిక వార్త నిజమై, అది ప్రతిపక్షాలకు చిక్కితే మాత్రం చంద్రబాబుకు న్యూసెన్సే!



వారంవారం బంగారం
ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!

ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం తెల్పి, కూపన్ కత్తిరించి జూన్ 30 తేది లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; ఐదు గ్రాముల బంగారు చైన్ బహుమతిగా గెల్చుకోండి. 22.6.97 తేది ఆదివారం ప్రసారం చేసిన థమ్స్‌అప్ పాటల సందడి ఆంకర్ ఎవరు?

సమాధానం [ ] కూపన్ నంబరు – 3
పేరు: .....
చిరునామా: .....
.....

వారం వారం బంగారం స్పాన్సర్: గోల్డ్ ప్యాలెస్
జైన్ దేవాలయం ఎదురుగా, మండపాల వీధి, నెల్లూరు

ప్రియదర్శిని కోచింగ్ సెంటర్
వేదాయపాళెం, గాంధీనగర్, నెల్లూరు -4
1996-1997 10వ తరగతి ఫలితాలు





ఊర్మిళ రేటు 85 లక్షలా?

ప్రతీ హిందీ దర్శకుడు ముకుల్ ఆనంద్ తీసే సినిమాల్లో నటించాలని సహజంగా హీరోయిన్లు తహతహలాడుతారు. ఈ మధ్య 'దడ్' చిత్రం తీయడం మొదలు పెట్టిన ఆనంద్ సెకండ్ హీరోయిన్ పాత్రకు 'రంగీలా' ఫేమ్ ఊర్మిళను అడిగాడట. 85 లక్షల రూపాయల పారితోషికాన్ని ఆమె డిమాండ్ చేసే సరికి మరు మాట్లాడకుండా వచ్చేశాడట. ఊర్మిళ మీరు ఇలా వుంది.... ఎవరేం చేస్తారు చెప్పండి!

తెలుగు తెరపై బెంగాలీ హీరోయిన్

తెలుగులో హీరోయిన్ల కొరత ప్రస్తుతం పట్టి పీడుస్తున్న సమస్య. ఈ సమస్యను అధిగమించేందుకు నిర్మాత రామానాయుడు, దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, ఇ.వి.వి. సత్యనారాయణ వంటివారు దుర్గిణి వేసి కొత్త తారల కోసం వెదుకులాడుతూ వుంటారు. మిస్ బెంగాల్, మిస్ కలకత్తా అవార్డు లందుకొని 27 బెంగాలీ చిత్రాల్లో నటించిన రచనను ఇవి



సత్యనారాయణ 'నేను ప్రేమిస్తున్నాను' చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయం చేస్తున్నాడు.

ఈ జనరేషన్‌కు తగ్గట్టుగానే నటిస్తానని, డ్రైక్టర్ కోరితే ఎక్స్‌పోజింగుకు సిద్ధమే నంటుంది రచన. మరి తిరిగితే రచన మంచి హీరోయిన్ అవుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

నాగార్జున ప్యాకెట్ మనీకి వందిచ్చిన అక్కినేని



హీరో అక్కినేని నాగార్జున మద్రాసు ఇంజనీరింగ్ కాలేజీలో బి.ఇ చదివేవారు. ఆ రోజుల్లో అతని ప్యాకెట్ ఖర్చులకు తండ్రి అక్కినేని నాగేశ్వరరావు నెలకి వందరూపాయలు మాత్రమే ఇచ్చేవాడట. అక్కినేని తన కుమారులను క్రమశిక్షణలో పెంచారనేదానికి ఈ విషయం చక్కని ఉదాహరణ.

మారని ముక్కు

సాహసవీరుడు - సాగరకన్య ఫేం శిల్పాశెట్టి ఈ మధ్య ముక్కుకు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకొంది. సర్జరీ పూర్తయ్యాక చూసిన వాళ్లు అది వరకు ముక్కే బాగుందన్నారట. దీంతో శిల్పా మళ్లీ సర్జరీ చేయించుకొంది. రెండు సర్జరీలు చేయించుకొన్నా ఆమె ముక్కుకు పూర్వపు పేపు రాలేదట; పాపం శిల్పా!



ESTD. 1989
VEDA VYASA ENGLISH MEDIUM SCHOOL
NEAR R.T.C. BUS STAND, ARAVINDA NAGAR, NELLORE -3
Ph : 328760
అం. ప్ర. ప్రభుత్వముచేగుర్తింపు పొందిన విద్యా సంస్థ
7th & 10th CLASS 100% RESULTS
COMPUTER EDUCATION
EDUCATION THROUGH AUDIO VISUAL AIDS
COMPULSARY LAB EXPERIMENTS
ADMISSIONS COMMENCED : FROM LKG TO CLASS X
HOSTEL - VAN FACILITY
Correspondent : A.P. BALAJI



"సఫలం కాగల సుప్రయోగం!"

"సుప్రయోగ" మన జిల్లాకు మరో మణిదీపం!

విద్యారంగంలో రాష్ట్ర వ్యాప్త ఖ్యాతి నార్జించింది నెల్లూరు జిల్లా. మెరికల్లాటి మేధావుల మేధస్సుకి మెరుగుపెట్టి, మేటి స్థితికి నడిపించడంలో మన జిల్లాదొక ప్రత్యేక చరిత్ర ఉన్నది.

నెల్లూరు పట్టణంలో గత పదిళ్లుగా జాతి రత్నాలకు సాన పెడుతున్న డాక్టర్ సి.వి. రామన్ విద్యా సంస్థలు ఆ రంగంలో తాము సాధించిన ఉన్నత ప్రమాణాలను పదిలపరచుకోవడమే గాక, విస్తృత పరచడానికి ఉద్యుక్తులయ్యారు.

నెల్లూరుకు 10 కిలోమీటర్ల వద్దనున్న నరసింహకొండ వద్ద ఒక సువిశాల ప్రదేశంలో విద్యార్థుల సర్వ తోముఖ వికాసానికి దోహదం చేయగల విద్యానంస్థను నెలకొల్పారు డాII సి.వి. రామన్ విద్యాసంస్థల రూపశిల్పి, నిర్మాత, అధినేత కె. మధుసూధనరెడ్డి. అంచెలంచెలుగ అభివృద్ధిని సాధించి, అనుభవంతో ముందుకుపోతున్న కార్యదక్షుడాయన.

విజ్ఞాన శాస్త్రంలో నోబిల్ బహుమతి పొందిన సి.వి. రామన్ పేర తన విద్యాసంస్థలను ప్రారంభించిన మధుసూధనరెడ్డి యీ పర్యాయం మరింత స్ఫూర్తి దాయకమైన పేరును ఎన్నిక చేసికున్నారు. అది 'సుప్రయోగ'. ఆ పేరులో (అది సంస్కృత పదం కావడంతో) ఒక భారతీయ సాంస్కృతిక సుగంధ వీచిక ఉంది. 'ఒక మంచి ప్రయోగం' అని ఆ పదం యొక్క అర్థం. అర్థవంతమైన యీ పేరు సార్థకమైనదిగా కనిపిస్తున్నది. సుప్రయోగ రెసిడెన్షియల్ స్కూల్ సఫలం కాగలదని పేరులోనే ద్యోతకమౌతున్నది!


మదనపల్లికి సమీపంలోని హార్సిలీ కొండలకు దగ్గరగా జిద్దు క్రిష్ణమూర్తి స్థాపించిన రిషివ్యాలి (Rishi Vally)ని స్ఫూర్తిగా తీసికున్నాడు మధుసూధనరెడ్డి. మన నెల్లూరుకు సమీపంలో, పెన్నా నదికి సమీపంగా, నరసింహాలు కొండ పాదం వద్ద ముప్పయ్ ఎకరాల్లో యీ సుప్రయోగం కొనసాగనున్నది. మహా నగరమైన కలకత్తాకు వందమైళ్ల లోపు దూరంలో శాంతినికేతన్‌ను రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించారు. సుప్రయోగ నగరంగా ఎదిగిన నెల్లూరుకు పది కిలోమీటర్ల దూరంలో నెలకొనడం ప్రత్యేకత.

జాతీయ స్థాయిలో, మన రాష్ట్రానికి గర్వ కారణంగా ఈ సంస్థను రూపొందించి, నిర్వహించాలన్నది మధుసూధనరెడ్డి ఆశయం. పదేళ్లలో ఆయన సాధించిన ఫలితాలు, ఆయన సంస్థలు సాధించిన ప్రగతిని గమనించిన ఎవరికైనా 'ఆయన ఆశయం వాస్తవ రూపాన్ని ధరిస్తుంది.'- అని నమ్మకం కలుగక మానదు.

చక్కని భవనాల్లో రూపొందిన యీ సంస్థ విద్యార్థుల మనఃఫలాల్లో ఒక మంచి ముద్రను వేయగలదు. విశాల ఆవరణం, గాలి, వెలుతురూ మనిషికి ఆహ్లాదకరమే గాక, ఆరోగ్యదాయకమే గాక, మానసిక శాస్త్ర రీత్యా ఎంతో సత్ ప్రభావాన్ని కలిగిస్తుంది. 'Elegancy' అనేది విద్యాసంస్థలకు (Educational Institutionsకి) ఎంతో అవసరం. పట్టణాలలో స్థలం ధర లక్షల్లో ఉంటుంది. అలాటి చోట ఒక ఆదర్శ విద్యా సంస్థను ఎవరూ నిర్మించలేరు. అందుకే పట్టణానికి 'దూరంకాని దూరంలో' ప్రశాంత ప్రకృతి వాతావరణంలో నెలకొల్పబడిన సుప్రయోగ ఒక 'జ్ఞాన ప్రయోగ' కాగలదని ఆశించవచ్చు.

ఎందరో విద్యావంతులు, మేధావులతో అవగాహనలు చర్చించి, భారతదేశంలోని ప్రముఖ విద్యాలయాలను సందర్శించి, రిషివేలీ, శాంతినికేతన్ స్థాయిలో మన నెల్లూరులో కూడా ఒక విద్యాలయాన్ని నెలకొల్పాలనే ఆలోచనకు రూపకల్పనే ఈ 'సుప్రయోగ'. విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, అనేక ఆసక్తికర అంశాలను ACN జమిందారుకు అందించారు శ్రీ మధుసూధనరెడ్డి.

సుప్రయోగ:- నెల్లూరుకు 10 కి.మీ. దూరంలోని నరసింహకొండ వద్ద అత్యద్భుతమైన ప్రశాంత వాతావరణంలో ఈ స్కూల్ నెలకొల్పబడుతోందన్నారు.



బాలికల హాస్టల్ సముదాయం.



సుప్రయోగకు సారధి కె. మధుసూధనరెడ్డి

విద్యాబోధన:- I.C.S.E /స్టేట్ బోర్డ్‌లలో III నుండి X వరకు విద్యాబోధన కలదు. (ఇంగ్లీష్ మీడియం మాత్రమే) III నుండి V వరకు కేవలం ICSE మరియు VI నుండి X వరకు ICSE / State Board రెండింటిలో నూ విద్యా బోధన వుంటుం దని అలాగే ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం వస్తున్న వేగవంత మార్పులకు అనుగు ణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రారంభం నుండి కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు.

గ్రంథాలయము:- విద్యార్థులలో స్వయం శిక్షణా సామర్థ్యాన్ని పెంచాలనే ఉద్దేశ్యంతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ గ్రంథాలయాన్ని సమీప భవిష్యత్తులో భారతదేశంలోని ప్రముఖ గ్రంథాలయాలలో ఒకటిగా తీర్చిదిద్దాలనేది సంస్థ ఉద్దేశ్యం. అని ఆయన చెప్పారు.

ప్రయోగశాలలు:- విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాక వాటిని ప్రయోగాత్మక రీతిలో వివరించుటకు చక్కటి ప్రయోగశాలలు అవసరం. అందుకే 'సుప్రయోగ' కృషిలో భాగంగా 'సుప్రయోగ' స్కూల్ నందు క్రీడల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, బాస్కెట్‌బాల్, టెన్నిస్, వాలీబాల్ వంటి క్రీడలకు ప్రత్యేక కోర్టులు నిర్మించడంతో పాటు క్రీడా శిక్షణకు అనుభవజ్ఞులైన P.E.T. టీచర్లను కూడా నియమించడం జరిగిందని, స్విమ్మింగ్ మరియు వాటర్ స్పోర్ట్స్ వసతులను కూడా 'సుప్రయోగ' స్కూల్ కలిగి వుందని మధుసూధనరెడ్డి చెప్పారు.

యోగా మరియు ధ్యానం:- విద్యార్థులందరికీ 'ధ్యానం' మరియు 'యోగా' శిక్షణ తప్పనిసరి. కరాటే, జూడో వంటి మార్షల్ ఆర్ట్స్‌లలో కూడా శిక్షణ జరుగుతుందని అన్నారు.


బోధనా సిబ్బంది:- మన రాష్ట్రం నుంచేకాక యితర రాష్ట్రాల నుంచి కూడా సుశిక్షితులు, సమర్థవంతులైన సిబ్బందిని నియమిస్తున్నామన్నారు.

ఆరోగ్యం మరియు వైద్యవసతి:- విద్యార్థులకు అందుబాటులో వుండే విధంగా 24 గంటలు పనిచేసే 'సుశ్రుత' వైద్య ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేసి అత్యవసర పరిస్థితులలో ఉపయోగించడానికి వాహనవసతిని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ఆహారం:- సమతుల్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించడమేకాకుండా అవసరమైన పరిస్థితులలో విద్యార్థులకు వారి తలిదండ్రుల, డాక్టర్ల సలహా మేరకు ఆహారం నమకూర్చబడుతుందని అన్నారు.

హాస్టల్:- విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా విశాల భవనాలలో హాస్టల్ వసతి కల్పించడమేకాకుండా హాస్టల్ విద్యార్థులకు ఎల్లవేళలా వార్డెన్ల ఉపాధ్యాయుల పర్యవేక్షణ వుంటుందని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోనున్నామని పేర్కొన్నారు.

నిరంతర ఆలోచనా శీలి, అభ్యుదయ భావుకుడైన మధుసూధనరెడ్డి 'సుప్రయోగం' సఫలమై నెల్లూరు జిల్లాకు జాతీయ ఖ్యాతి నార్జించగలదని ఎ.సి.యన్. జమిన్‌రైతు ప్రగాఢ విశ్వాసం.



బాలుర హాస్టల్ సముదాయం.

Sponsored Feature

జూహీ కీలునొప్పి



ఒక సినిమా షూటింగ్‌లో జాహిచావ్లా మోకాలి కీలు టెనికింది. ఆ నొప్పితోనే స్టూడియోలకు వస్తూంది సుకుమారి. నొప్పి తగ్గేదాక డ్యాన్సులు, గంతుల సీన్లు జాంతానై అని చెప్పేసింది. ముఖం కన్పించే సీన్ల షూటింగ్ మాత్రమే వప్పుకొంటున్నది.

అక్షయ్ సెంటిమెంట్

అక్షయ్‌తో ఖిలాడి చిత్రం షూటింగ్‌కు త్వరలో కెనడా రావాలని చెప్పారట నిర్మాతలు – జాహిచావ్లాకు. అది విన్నప్పటి నుంచి గిలి పడిపోయిందామెకు. అక్షయ్‌తో షూటింగ్‌లు జరిపేటప్పుడే సోనాలి మోకాలు, రవీనా వెన్ను, పూజా చెయ్యి, శిల్పా కాలుకు దెబ్బలు తగిలాయట. అసలే కీలునొప్పితో బాధపడుతున్న తాను అక్షయ్‌తో కలిసి నటిస్తే ఇంకే పార్టు విరగ్గొట్టుకో వలసి వస్తుందేనని వాడలి పోతున్నది జూహి.

నాకేప్పిడే బంధాలూవద్దు!



నాకి వయస్సులో కావలసిన 'వివేకం' ఫుల్లా పొందాలో నాకు తెలుసు. జీవితంలో వెరైటీ కోరుకునే దాన్ని నేను; రోజూ చైనీస్ భోజనం చేస్తే బోర్ కొట్టదా? మగవారి పొందు విషయంలోనూ అంతే! నాకు సరదాలు కావాలి కాని – హీరోయిన్‌గా అంతా ఎంతో ఎదగాల్సిన సమయంలో బంధాలు పెంచుకోవడం నాకిష్టం లేదు – అంటూంది మమతా కులకర్ణి.

నిజంగా బంధం పెంచుకొరలస్తే వా ధాయిస్ సల్మాన్‌ఖాన్, బాలీవుడ్ తారు, పరిశ్రమలో వారిద్దరి ఎలిజిబుల్ బాచలర్స్. అమీర్‌ఖాన్‌తో, సాజిద్ సజీయాద్ వాలాతో వారు సంబంధం అంటగట్టి పుకార్లు లేవదీస్తున్నారు అవి అబద్ధం అన్నది మమత.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore